# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

22.8.2025 శుక్రవారం Friday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 73 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ.2.00 | Published from : Hyderabad Circulated to : Telangana









# హైడ్రా.. కొరడా

## రూ.400 కోట్ల ప్రభుత్వ భూమి సేఫ్

- 16,000 చదరపు గజాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- అక్రమంగా వెలిసిన హోటల్ షెడ్డు తొలగింపు
- కబ్జాకు గురైన రెండు పార్కులు, రోడ్లకు విముక్తి
- జూబ్లీ ఎన్‌క్లేవ్‌ప్రతినిధుల ఫిర్యాదు
- సమగ్ర విచారణ జరిపి చర్యలు
- కబ్జాదారులపై పోలీస్ కేసులు నమోదు చేస్తామని వెల్లడి

**హైదరాబాద్, ఆగస్ట్ 21:** హైడ్రా దాడితో నగరంలో భారీ విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం నుండి బయటపడింది. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదను ధృవకీరించి సకాలంలో స్పందించింది. దీంతో కోట్ల విఉలువైన ప్రభుత్వ భూమిని కాపాడగలిగారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మాదాపూర్ ప్రాంతంలోని జూబ్లీ ఎన్‌క్లేవ్‌లో పార్కులతో పాటు- రహదారులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. 22.20 ఎకరాల్లో సుమారు 100 ప్లాట్లతో అనుమతి పొందిన ఈ లేఔట్‌లో 4 పార్కులుండగా దాదాపు 8,500 గజాలుగా ఉన్న రెండు పార్కులు కబ్జాకు గురయ్యాయి. అలాగే 5 వేల గజాల మేర రోడ్డు కూడా కబ్జాకు గురైంది. వీటికి తోడు.. 300ల గజాల ప్రభుత్వ స్థలంలో అక్రమంగా వెలిసిన హోటల్ షెడ్డును కూడా హైడ్రా తొలగించింది. ఇలా మొత్తం 16000 గజాల స్థలాన్ని హైడ్రా కబ్జా చెర నుంచి కాపాడింది. దీని విలువ సుమారు రూ.400 కోట్ల వరకు ఉంటుందని అంచనా. 1995లో అనుమతి పొందిన ఈ లేఔట్‌ను 2006లో ప్రభుత్వం రెగ్యులరైజ్ కూడా చేసింది. ఇదే అదనుగా ఈ లేఔట్ ప్రకారం జీహెచ్‌ఎంసీకి గిఫ్ట్ డీడ్ చేసిన పార్కులను జైహింద్‌రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేశారంటూ జూబ్లీ ఎన్‌క్లేవ్ లేఔట్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

మిగతా 2 లో

# ఉపరాష్ట్రపతి పదవికి సుదర్శన్‌రెడ్డి నామినేషన్

ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జ స్టిస్ సుదర్శన్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశా రు. నామినేషన్‌కు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ అగ్ర నేతల సమక్షంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహు ల్ గాంధీ సహా పలువురు ఇండియా కూటమి నేతలు హాజరయ్యారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి నామినేషన్‌ను బలపరు స్తూ సోనియా సహా 20 మంది ఎంపీలు సంతకాలు చేశారు.

4





## నాపై మరిన్ని కుట్రలు

కుట్రదారులే వేధింపులకు గురి చేస్తే ఎలా
సింగరేణి కార్మికులకు కవిత బహిరంగ లేఖ

.. వివరాలు 3లో



## ఏసీబీ వలలో చిక్కిన ఆర్మూర్ ఎంవీఐ

రూ.25 వేలు తీసుకుంటుండగా పట్టివేత

.. వివరాలు 2లో



## ఏడాదిలోనే లక్ష ఫిర్యాదులు

.. వివరాలు 2లో

# ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు?

## చర్యలు ఎప్పుడు తీసుకుంటారు?

కాళేశ్వరంపై వాడీవేడిగా వాదనలు
విచారించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్



కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక పరిస్థితి ఏంటని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. "నివేదికను అసెంబ్లీలో పెట్టడానికి ముందే చర్యలు తీసుకుంటారా? అసెంబ్లీలో చర్చించిన తర్వాత తీసుకుంటా రా? కమిషన్ నివేదికపై ఏంచేశారన్న వివరాలు కూ డా ఉండాలి కదా? వాటిని కూడా అసెంబ్లీలో పెడతారా? కమిషన్ నివేదిక ఇచ్చిన 6 నెలల్లో చర్యలు తీసుకోవాలని చట్టంలో ఉంది" అని పేర్కొంది. తమకు అత్యవసరం ఉందని.. మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషనర్లు పేర్కొంటున్న నేపథ్యంలో ఈ సమాచారం తమకు కీలకమని చీఫ్‌జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం వ్యాఖ్యానించింది.

మిగతా 2 లో

## మీకు పలుకుబడి ఉంటే యూరియా తెప్పించండి

కేంద్రంతో మాట్లాడి రైతుల గోస తీర్చండి
కాంగ్రెస్‌పై విషప్రచారం మానండి
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి మంత్రి తుమ్మల సవాల్



3



## పార్లమెంట్ సమావేశాలు నిరవధిక వాయిదా

- బీహార్ సర్ వ్యవహారంతో చర్చలకు మంగళం
- విపక్షాల తీరుపై స్పీకర్ ఓం బిర్లా అసహనం

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు గురువారం నిరవధికంగా వాయిదా పడ్డాయి. నెలరోజుల ఈ సమావేశాలు ఆరంభం నుంచి కీలకమైన చర్చలకు వీల్లేకుండా, అత్యంత కీలకమైన ప్రజా సమస్యల ప్రస్తావన లేకుండా ముగిశాయి. బీహార్ అసెంబ్లీ ఎన్నికల సంబంధిత ఓటర్ల జాబితా సవరణల (సర్) అంశం ఆది నుంచి అంతం వరకూ వివాదాస్పదం అయింది. పెద్ద ఎత్తున ఓట్లచోరీ జరిగిందని, దీనిపై ముందుగా చర్చ జరగాల్సిందే నని కాంగ్రెస్ సారథ్యంలో ఆప్ మినహా ఇతర పార్టీలు ఒక్కటిగా నిలిచి పట్టుపట్టాయి.

4

# దక్షిణాది రాష్ట్రాల ఆదాయాన్ని తగ్గించొద్దు




వార్షికాదాయాన్ని 14శాతానికి పెంచాలి
లేకుంటే ప్రజలకు సంక్షేమం ఇవ్వలేం
జీఎస్టీ సమావేశంలో డిప్యూటీ సీఎం

**న్యూ ఢిల్లీ, ఆగస్టు 21:** జీఎస్టీ రేట్ల సరళీకరణ, పన్ను భారం తగ్గించడం ఆహ్వానించదగ్గదే అయినప్పటికీ రాష్ట్రాల ఆదాయాలు క్షీణించకుండా రక్షించే చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. లేకుంటే పేద, మధ్యతరగతి ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర ప్రజల కోసం చేపడుతున్న మౌలిక వసతుల ప్రాజెక్టులు దెబ్బతింటాయని హెచ్చరించారు. గురువారం ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో జీఎస్టీ కౌన్సిల్ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా

మిగతా 2 లో



# జర్నలిస్టుల భూములపై సుప్రీం తుది తీర్పు

గతంలో ఇచ్చిన తీర్పుపై రివ్యూ తిరస్కరణ


తెలంగాణలో హౌసింగ్ సొసైటీలకు సుప్రీం కోర్టు లో మరోసారి చుక్కెదురైంది. జిహెచ్‌ఎంసి పరిధి లో భూకేటాయింపుల్ని రద్దు చేస్తూ 2024లో ఇచ్చిన తీర్పుపై దాఖలైన రివ్యూ పిటిషన్లను సుప్రీం కోర్టు తోసిపుచ్చింది.

2

## ఇంజనీరింగ్ ఫీజుల పెంపుపై కీలక నిర్ణయం

అకౌంట్స్, ప్రమాణాల పరిశీలనకు ఆదేశం

2





2

## లొంగిపోయిన మావో అగ్రనేతలు

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...



# ఆపరేషన్ హైడ్రా.. 400 కోట్ల ప్రభుత్వ భూమి సేఫ్

మొదటి పేజీ తరువాయి

దీనిపై క్షేత్రస్థాయిలో విచారించిన హైడ్రా అధికారులు కబ్జాలు వాస్తవమే అని నిర్ధరించుకున్నారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు వాటిని గురువారం తొలగించారు. వెనువెంటనే పార్కు స్థలాన్ని హైడ్రా కాపాడినట్టు- సూచిస్తూ బోర్డులు కూడా పెట్టారు. పార్కులు, ప్రభుత్వ స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు- చేశారు. కబ్జాకు పాల్పడ్డవారిపై పోలీసు కేసులు పెడుతున్నట్టు- హైడ్రా అధికారులు తెలిపారు. హైటెక్ సిటీ నుంచి కొండాపూర్ రహదారికి ఆనుకొని మెటల్ చార్మినార్‌కు ఎదురుగా సుమారు 300 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి.. అనుమతి లేకుండా హోటల్ నిర్మించి అద్దెలను జైహింద్‌రెడ్డి అనే వ్యక్తి పొందుతున్నాడని జూబ్లీ ఎన్‌క్లేవ్ ప్రతినిధులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదే స్థలంలో భారీ ప్రకటనల హోర్డింగ్ కూడా పెట్టి రెండింటి ద్వారా నెలకు రూ.4 లక్షల వరకూ ఆదాయం పొందుతున్నాడని తెలిపారు. ప్రభుత్వ స్థలంలో హోటల్‌ను నిర్మించి అద్దె వసూలు చేస్తున్న వైనంపై గతంలో జీహెచ్ఎంసీ నోటీసులు కూడా ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. 2006లో రెగ్యులరైజ్ అయిన లే ఔట్ అక్కడి ప్లాట్ యజమానులకు తెలియకుండా తర్వాత ఎలా రద్దవుతుందని వాపోయారు. యూఎల్‌సీ ల్యాండ్ అయితే ప్రభుత్వానికి చెందుతుందని.. మధ్యలో జైహింద్‌రెడ్డిది ఎలా అవుతుందని ఎన్‌క్లేవ్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఆయనపై చాలావరకు



ల్యాండ్ గ్రాబింగ్ కేసులున్నాయని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. దీంతో హైడ్రా గురువారం ఆక్రమణలను కూల్చివేసింది. అలాగే దీనిపై చర్యలకు కూడా ఉపక్రమించనుంది. హైడ్రా చర్యను లే ఔట్ యజమానులు అభినందించారు.

# లొంగిపోయిన మావో అగ్రనేతలు



**హైదరాబాద్, ఆగస్ట్ 21:** మావోయిస్ట్ అగ్రనేతలు లొంగిపోయారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఎదుట ఇద్దరు సెంట్రల్ కమిటీ మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు. మావోయిస్టు సీనియర్ స్టేట్ కమిటీ సభ్యురాలు కాకరాల సునీత సీపీ ఎదుట లొంగిపోయారు. ఆమె తండ్రి, ఒక విప్లవ రచయితల సంఘం నాయకుడిగా పని చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఇందుకు సంబంధించిన వివరాలును సీపీ వెల్లడించారు. వరవరరావు, గద్దర్ లాంటి విప్లవకారులు వారి ఇంటికి వస్తుండటంతో సునీత మావోయిస్టుల సిద్ధాంతాల వైపు మొగ్గు చూపారు. ఆమె 1986లో పీపుల్స్ వార్ పార్టీలో ఉన్నారు. 1986 ఆగస్టులో టీ-ఎల్ఎన్ చలం గౌతమ్ అలియాస్ సుధాకర్‌ను వివాహం చేసుకున్నారు. విజయవాడ, గుంటూరు ప్రాంతాల్లో సెంట్రల్ ఆర్గనైజర్‌గా పనిచేశారు. 1992లో నల్లమల అడవుల్లోకి వెళ్లారు. 2001లో ఏవోబీ ప్రాంతానికి, 2006లో దండకారణ్యానికి బదిలీ అయ్యారు. చెన్నూరి హరీశ్ అలియాస్ రమణ కూడా గురువారం లొంగిపోయారు. ఆయన పదో తరగతి చదువుతున్నప్పుడు ఏటూరునాగారం బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో మావోయిస్టు సిద్ధాంతానికి ఆకర్షితులయ్యారు. 2024లో ఏసీఎంగా పనిచేశారు. వీరిద్దరూ ఎన్నో ఎన్‌కౌంటర్లలో పాల్గొన్నారు. జనజీవన స్రవంతిలో పాల్గొనడం మంచి పరిణామం అని సీపీ తెలిపారు. మావోలు జనజీవితంలోకి రావాలని, హింసను వీడాలని అన్నారు.

# ఇంజనీరింగ్ ఫీజుల పెంపుపై కీలక నిర్ణయం

## అకౌంట్స్, ప్రమాణాల పరిశీలనకు ఆదేశం



**హైదరాబాద్, ఆగస్ట్ 21:** ఇంజినీరింగ్, వృత్తి విద్యా కాలేజీల్లో ఫీజుల పెంపుపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కళాశాలలు అందించే అకౌంట్స్‌తో పాటు ఆయా కళాశాల్లో విద్యా ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఫీజులు నిర్ధరించాలని నిర్ణయించింది. ఈమేరకు ఫీజుల పెంపునకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇంజినీరింగ్, వృత్తి విద్యా కళాశాలల్లో విద్యార్థుల హాజరు, ఫేషియల్ రికగ్నేషన్ అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చెల్లింపులు సహా విద్యార్థులను పరిశోధనల వైపు ప్రోత్సహిస్తున్నారా అనే అంశాలను సైతం పరిగణనలోకి తీసుకోనున్నట్టు- ఉత్తర్వుల్లో పేర్కొంది. కాలేజీలు నాణ్యమైన విద్య అందిస్తున్నాయా? ఆ కాలేజీల్లో విద్యార్థులకు ప్లేస్ మెంట్స్ ఎలా ఉన్నాయి అనే అంశాలపైనా దృష్టి సారించనుంది. జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్‌లు, ప్రభుత్వ నిబంధనలను ఏ మేరకు అమలు చేస్తున్నారనే అంశాలను సైతం పరిశీలించిన తర్వాతే కళాశాలల్లో ఫీజులను నిర్ధరించనున్నట్టు- ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

# జర్నలిస్టుల భూములపై సుప్రీం తుది తీర్పు

## గతంలో ఇచ్చిన తీర్పుపై రివ్యూ తిరస్కరణ

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 21 :** తెలంగాణలో హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టులో మరోసారి చుక్కెదురైంది. జిహెచ్ఎంసి పరిధిలో భూకేటాయింపుల్ని రద్దు చేస్తూ 2024లో ఇచ్చిన తీర్పుపై దాఖలైన రివ్యూ పిటిషన్లను సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. ఎంపిలు, ఎంఎల్ఎలు, జర్నలిస్టు తదితర సొసైటీల తరఫున ముకుల్ రోహత్గీ, సిద్ధార్థ్ లూథ్రా సహా మొత్తం 8 మంది వాదించారు. 2008లో కేటాయింపులు జరిపి నిర్మాణాలు కూడా చేపట్టారని ఇప్పుడు వేరే చోటు-కు వెళ్లలేరంటూ వాదిం చారు. కరుణ, దయతో ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగ స్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనాన్ని కోరారు. రూ.8 నుంచి 30 వేల జీతాలుండే జర్నలిస్టుల్ని రూ.2.5 లక్షలు (జీతాలు, అలవెన్సులు) పొందే ఎంపిలు, ఎంఎల్ఎలులు, ఐఎఎస్‌లతో సమానంగా చూస్తున్నారని వాదించారు. జర్నలిస్టులది ప్రత్యేక తరగతి అని, ప్రజాస్వామ్య నాలుగో స్తంభంగా పనిచేస్తారని కోర్టుకు విన్నవించారు.అయినా ధర్మాసనం పట్టించుకోలేదు.

# కర్ణాటకకు చెందిన కుటుంబం ఆత్మహత్య

**హైదరాబాద్,ఆగస్ట్21:** హైదరాబాద్‌లో దారుణం చోటు- చేసుకుంది. మియాపూర్‌లో ఐదుగురు మృతి చెందిన ఘటన కలకలం రేపింది. అనుమానాస్పద స్థితిలో ఉన్న మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా స్థానికులు చెబుతున్నారు. ఆత్మహత్య చేసుకున్నట్లు- పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. మృతులను కర్ణాటక గుల్బర్గా జిల్లా సేడం మండలం రంజోలికి చెందిన లక్ష్మయ్య (60), వెంకట(55), అనిల్ (32), కవిత (24)గా గుర్తించారు. వీరితోపాటు- ఓ రెండేళ్ల చిన్నారి కూడా మృతి చెందినట్లు- పోలీసులు చెబుతున్నారు. శవాలను స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టమ్‌కు పంపారు.



# దక్షిణాది రాష్ట్రాల ఆదాయాన్ని తగ్గించొద్దు

మొదటి పేజీ తరువాయి

డిప్యూటీ సీఎం మాట్లాడారు. జీఎస్టీ ప్రవేశపెట్టిన సమయంలో రాష్ట్రాల వార్షిక వృద్ధి రేటు 14శాతం వృద్ధి కలుగుతుందని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వృద్ధి రేటులో లోటును పూరించడానికి, రాష్ట్రాలు స్థిరంగా వృద్ధిని సాధించేందుకు మొదటి 5 సంవత్సరాలపాటు జీఎస్టీ పరిహారం అందించే విధానం అమలులోకి వచ్చిందని వివరించారు. అయితే, ఇప్పటి వరకు 14శాతం వృద్ధి స్థిరపడలేదని, ప్రస్తుతం రాష్ట్రాల వార్షిక వృద్ధి కేవలం 8 నుంచి 9శాతం మధ్యలోనే ఉందని తెలిపారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు వంటి దక్షిణ రాష్ట్రాలు దేశ ఆదాయాలకు గణనీయంగా సహకరిస్తున్నప్పటికీ, జాతీయ ఆదాయంలో వాటి వాటాకు తగిన విధంగా నిధుల పంపిణీ జరగడం లేదని తెలిపారు. జీఎస్టీ సంస్కరణలలో భాగంగా రేట్ రేషనలైజేషన్ ప్రతిపాదనకు మద్దతు తెలిపినా, దానికి సరైన పరిహార యంత్రాంగం ఉండాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అందుకు ప్రస్తుతం అమలులో ఉన్న పరిహార సెస్సు కొనసాగించి, ఆ మొత్తాన్ని పూర్తిగా ఆయా రాష్ట్రాలకు ఇవ్వాలని ప్రతిపాదించారు. లేకపోతే, పరిహార సెస్సును రద్దు చేసి,




సిగరెట్లు, మద్యం, విలాస వస్తువుల వంటి 'సిన్' లేదా లగ్జరీ ఉత్పత్తులపై జీఎస్టీ రేట్లు ప్రస్తుత స్థాయికి పెంచి, అదనంగా లభించే ఆదాయాన్ని రాష్ట్రాలకు కేటాయించాలన్నారు. దీనివల్ల సాధారణ పన్ను చెల్లింపుదారులపై భారం తగ్గడంతో పాటు పేద, మధ్యతరగతి సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం సమర్ధవంతంగా కొనసాగించగలదని పేర్కొన్నారు.

# ఒక్క ఏడాదిలోనే లక్ష ఫిర్యాదులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** భారతీయ రైల్వేలో ప్రయాణికుల సమస్యలు ఇటీవలే కాలంలో సర్వసాధారణమైపోయాయి. రైళ్లలో అందించే ఫుడ్ నాణ్యతకు మొదలు, టాయిలెట్స్‌లో నీళ్ల కొరత వరకూ ఏటా పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు అందుతుంటాయి. అయితే, రైళ్లలోని టాయిలెట్స్, వాష్ బేసిన్‌లలో నీళ్లు రావట్లేదని 2022-23లో ఏకంగా లక్షకుపైగా ఫిర్యాదులు వచ్చినట్లు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక వెల్లడించింది. అందులో దాదాపు 34 శాతం కేసులు పరిష్కరించినట్లు పేర్కొంది. సుదూరం ప్రయాణించే రైళ్లలో పరిశుభ్రతకు సంబంధించి 2018-19 నుంచి 2022-23 వరకు భారతీయ రైల్వే పనితీరుపై కాగ్ నివేదిక రూపొందించింది. ఇందులో 2022-23 ఏడాదిలోనే రైళ్లలోని టాయిలెట్‌లు, వాష్ బేసిన్‌లలో నీళ్లు లేవట్లేదంటూ దాదాపు 1,00,280 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపింది. అందులో 33,937 కేసులను సకాలంలో పరిష్కరించినట్లు తెలిపింది. నిర్దేశిత స్టేషన్లలో నీరు నింపడంలో వైఫల్యం కారణంగానే ఈ సమస్య తలెత్తుతున్నట్లు కాగ్ తన నివేదికలో వెల్లడించింది. ఇందుకు సంబంధించిన నివేదికను కాగ్ పార్లమెంట్‌కు బుధవారం అందించింది.

# ఏసీబీ వలలో చిక్కిన ఆర్మూర్ ఎంవీఐ

## రూ.25 వేలు తీసుకుంటుండగా పట్టివేత

**నిజామాబాద్,ఆగస్ట్21:** ఆర్మూర్ ఎంవీఐ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. వాహనానికి సంబంధించి చెక్‌లిస్ట్‌లో క్లియరెన్స్ కోసం ఎంవీఐ గుర్రం వివేకానంద రెడ్డి ఓ వ్యక్తి నుంచి రూ.25 వేలు డిమాండ్ చేశారు. సదరు వ్యక్తి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ మేరకు ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం 16 మందితో కూడిన బృందం ఆర్మూర్ ఎంవిఐ కార్యాలయం చుట్టుపక్కల నిఘా ఉంచారు. ఫైళ్లు పెండింగ్ ఉన్న సదరు వ్యక్తి ఎం వి ఐ అధికారి అసిస్టెంట్. తిరుపతి వాహనం యజమానికి 25వేలు అందించాడు. అధికారి అసిస్టెంట్ ఎంవీఐకి లంచం ఇస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా ఏసిబి అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. గతంలో ఏవైనా అవకతవకలు జరిగాయని పరిశీలించిన తర్వాత ఎంవిఐ అధికారి ఇంట్లో, బంధువుల ఇళ్లలో సోదాలు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. అధికారుని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.


# కాళేశ్వరంపై వాడీవేడిగా వాదనలు

## విచారించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్

## ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు..?

## చర్యలు ఎప్పుడు తీసుకుంటారని ప్రశ్నలు

**హైదరాబాద్, ఆగస్టు 21:** మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హై కోర్టులో గురువారం విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రేయర్‌గా పేర్కొన్నారు పిటిషనర్లు. కేసీఆర్ తరఫున వాదనలను సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం వినిపించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. కమిషన్ నియమిస్తూ గత ఏడాది జీఓను కొట్టేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. తమకు కమిషన్ నివేదికను ఇవ్వలేదని కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్‌లో సుందరం తెలిపారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని పిటిషన్‌లో వెల్లడించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్ఎస్‌ని ప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరుపు న్యాయ వాది తెలిపారు. రాజకీయ వ్యూహంతోనే జస్టిస్ గోష్ కమిషన్ కమిషన్ నియామకం జరిగిందని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని వివరించారు. దురదృష్టవశాత్తు వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజ్ ఒక పిల్లర్ కుంగిందని.. వర్షాకాలంలో అకాల వర్షాలు కారణంగా కూలిందని తెలిపారు. కుంగిపోవడానికి డిజైనింగ్ కానీ ఇంజనీరింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరుపు న్యాయవాది స్పష్టం చేశారు. నివేదిక కాపీలను తమకు అందజేయకుండా మీడియాకు అందజేయడంలో దురుద్దేశం ఉందని చెప్పుకొచ్చారు. సాధారణ ప్రజల్లో తమ పరువును అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని తెలిపారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని న్యాయవాది సుందరం తెలిపారు. నోటీసులో సరైన విధానంలో ఇవ్వలేదని వాదించారు. నివేదికను కూడా కేసీఆర్, హరీశ్ రావుకు అందించలేదన్న న్యాయవాది సుందరం వెల్లడించారు.





పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని సుందరం తెలిపారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని అన్నారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. పిటిషనర్లు కేసీఆర్, హరీష్‌రావు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని ఏజీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయట పెట్టారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి జర్నలిస్టుకు 60 పేజీల నివేదిక అందజేశారని సుందరం తెలిపారు. కోర్ట్‌కి సమర్పించిన కాపీలు సరిగ్గా కనిపించడం లేదని హైకోర్టు అభిప్రాయ పడింది. నివేదిక కాపీలు సరిగ్గా కనిపించేలా ఇస్తే తర్వాత విచారణ చేస్తామని తెలిపింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా ఈరోజే విచారణ కొనసాగించాలని కేసీఆర్ తరుపు న్యాయవాది సుందరం కోరారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా అని ఏజీని హైకోర్టు మూడు ప్రశ్నలు వేసింది. నివేదిక కాపీను పబ్లిక్ డొమైన్‌లో పెట్టారా..? పిటిషనర్లకు 8కింద నోటీసులు ఇచ్చారా లేదా..? కమిషన్ నివేదిక ప్రస్తుత పరిస్థితి ఏంటి? అని హైకోర్టు ప్రశ్నించింది. తాము ఇచ్చిన నోటీస్ 8బీ నోటీస్ అని న్యాయస్థానానికి ఏజీ తెలిపారు.సెక్షన్ మెన్షన్ చేయనంత మాత్రానా అది 8 బి నోటీస్ కాదని కాదంటే ఎలా అని ప్రశ్నించారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించాల్సిందేనని పట్టుబట్టారు. కిరణ్‌భేడీ కేస్‌కి ఈ కేస్‌కు తేడాలు ఉన్నాయని ఏజీ తెలిపారు. రిపోర్టును తాము ఎక్కడ పబ్లిక్ డొమైన్లో పెట్టలేదని ఏజీ క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో చర్చించాకే పబ్లిక్ డొమైన్‌లో పెడతామని స్పష్టం చేశారు. కౌంటర్‌లో మరిన్ని వివరాలు పొందపరుస్తామని వివరించారు. ఈ స్టేజిలో ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని హైకోర్టును ఏజీ కోరారు. అసెంబ్లీలో ఈ నివేదికపై చర్చించాక తదుపరి విచారణ చేపట్టాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులిచ్చారా అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కమిషన్‌ను ప్రభుత్వం వేసిందని ఏజీ తెలిపారు. కమిషన్ నివేదికను కేబినెట్ సులభంగా అర్థం చేసుకునేలా 60పేజీల నివేదిక రూపొందించారని ఏజీ తెలిపారు. 60పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినెట్ ఆమోదించిందని ఏజీ వెల్లడించారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినెట్ నిర్ణయం తీసుకుందని ఏజీ వివరించారు. అసెంబ్లీలో చర్చించే వరకు ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టవద్దని ఏజీ సూచించారు. ఈ పిటీషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద నోటీసులివ్వలేదని పిటీషనర్లు తప్పుపట్టడం చెల్లదని ఏజీ పేర్కొన్నారు. అయితే ఈ విచారణ రేపటికి హై హైకోర్టు వాయిదా వేసింది. ఏజీకి మరోసారి హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదికను ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు??? అని అడిగింది. ఈ నివేదికపై చర్యలు తీసుకున్నాక అసెంబ్లీలో పెడతారా??? అని ప్రశ్నించింది. అసెంబ్లీలో పెట్టాక నివేదికపై చర్యలు తీసుకుంటారా?? అని నిలదీసింది. రేపు లేదా సోమవారం సమాచారం తెలుసుకుంటానని ఏజీ తెలిపారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం 22 ఆగస్టు 2025 కరీంనగర్


# నాపై మరిన్ని కుట్రలు చేస్తున్నారు

## కుట్రదారులే వేధింపులకు గురి చేస్తే ఎలా

## సింగరేణి కార్మికులకు కవిత బహిరంగ లేఖ



**హైదరాబాద్, ఆగస్ట్ 21:** సింగరేణి కార్మికుల కోసం పోరాడుతుంటే నాపై కుట్ర పన్నుతున్నారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. భారత రాష్ట్ర సమితిలో జరుగుతున్న పరిణామాలు అందరికీ తెలుసు. నా తండ్రికి రాసిన లేఖను నేను అమెరికా వెళ్లినప్పుడు లీక్ చేశారు. నాపై కుట్రలకు పాల్పడుతున్న వారిని బయటపెట్టాలని కోరితే.. నాపైనే కక్షకట్టారు. ఆ కుట్రదారులే నన్ను వివిధ రూపాల్లో వేధింపులకు గురి చేస్తున్నారు. నేను అమెరికాలో ఉన్న సమయంలోనే గౌరవ అధ్యక్ష ఎన్నిక జరిగింది. చట్టవిరుద్ధంగా టీ-వీజీకేఎస్ సమావేశం నిర్వహించి ఎన్నుకున్నారని కవిత తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న కవిత ఈ మేరకు సింగరేణి బొగ్గు గని కార్మికులకు బహిరంగ లేఖ రాశారు. టీ-వీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల చట్టాలకు విరుద్ధంగా పార్టీ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారన్నారు. రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగింది. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకంట్ల కవితను ఆ పదవి నుంచి సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తొలగించారు. ఆమె స్థానంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కొప్పుల ఈశ్వర్‌ను కేటీ-ఆర్ నియమించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీలో అన్నాచెల్లెళ్ల మధ్య పోరు మరింత తీవ్రంగా మారినట్లు- అయింది. అయితే కల్వకుంట్ల కవిత ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కార్మికులకు గురువారం ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. టీ-బీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా పదేళ్ల పాటు- మీకు సేవ చేసుకునే అవకాశం నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ పదేళ్ల కాలంలో టీ-బీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా ప్రతి కార్మిక కుటుంబంలో ఒక సోదరిగా మీకు సేవలందించాను. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పార్టీ ఆఫీస్‌లో ఈ ఎన్నిక నిర్వహించడం సాంకేతికంగా తప్పా ఒప్పా అనే అంశాలను పక్కన పెడితే రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగినట్టుగా తెలుస్తోన్నది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం తాను పోరాడుతుంటే కొందరు తనపై కుట్రలు పన్నుతున్నారు. అలాంటి కుట్రలతో వ్యక్తిగతంగా తనకు వచ్చే నష్టం ఏమీ లేకపోయినా, కార్మికుల శ్రేయస్సుకు కృషి చేస్తున్న తనను తొలగించి వారి ఐక్యతను దెబ్బతీయడమే కొందరి లక్ష్యంగా కనిపిస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే సంస్థలో డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చే పద్ధతిని పక్కన పెడితే గౌరవ కేసీఆర్ గారిని ఒప్పించి తిరిగి డిపెండెంట్ ఉద్యోగాలను కారుణ్య నియామకాల పేరుతో పునరుద్ధరించేలా చేశాను. పార్టీ రజతోత్సవ సభలో పార్టీ అధినేత కేసీఆర్ ప్రసంగంపై వివిధ వర్గాల ప్రజలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను తాను లేఖ రూపంలో తెలియజేశాను. తన తండ్రిగారైన కేసీఆర్ కి తాను గతంలోనూ ఇలాంటివి ఎన్నో లేఖలు రాశాను. తాను గతంలో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు కేసీఆర్ గారికి రాసిన ఆ లేఖను లీక్ చేశారు. ఆ లేఖను లీక్ చేసి తనపై కుట్రలకు పాల్పడుతున్న వారు ఎవరో బయట పెట్టాలని తాను కోరాను. పార్టీలో జరుగుతోన్న వ్యవహారాలను తాను ప్రశ్నించడమే తప్పు అన్నట్టుగా తనపై కక్షగట్టారు. ప్రతి కార్మిక కుటుంబంలో సభ్యురాలిగా ఎల్లవేళలా నేను మీ వెన్నంటే ఉంటాననని మాట ఇస్తున్నానని కవిత తన లేఖలో పేర్కొన్నారు.

# మేడారంలో 40కోట్లతో స్మృతివనం



## మంత్రులు సీతక్క, లక్ష్మణ్ వెల్లడి

**హైదరాబాద్, ఆగస్ట్ 21:** మేడారం గ్రామంలో దాదాపు రూ.40 కోట్ల వ్యయంతో 29 ఎకరాల విస్తీర్ణంలో సమ్మక్క, సారలమ్మ స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు- రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలియచేశారు. గురువారం సచివాలయంలో వారు మాట్లాడుతూ, వచ్చే జనవరి 28 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు గతంలో మరెప్పుడూ లేనివిధంగా రూ.150 కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈసారి జాతరకు ముందస్తుగా నిధులు మంజూరు చేయడం వల్ల సకాలంలో జాతర పనులు పూర్తవుతాయని అన్నారు. సమ్మక్క, సారలమ్మ చరిత్ర, వారి పోరాటాలు, గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా మేడారం గ్రామంలో 29 ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యేకంగా స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు మంత్రి ధనసరి అనసూయ వెల్లడించారు. 13వ శతాబ్దం నాటికి చెందిన మేడారం తల్లుల చరిత్ర, గిరిజన సంస్కృతిని తెలియ చేసే విధంగా ఈ స్మృతి వనం ఉంటు-oదని వివరించారు. మేడారంలో జంపన్న వాగు నుండి మేడారం గద్దెల వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డును విస్తరించి డివైడర్లు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. దీనితో పాటు అమ్మవార్ల గద్దెల చుట్టూ విస్తరణ, అభివృద్ధి పనులను ఆదివాసీ పూజారులతో చర్చించి చేపట్టనున్నట్టు- తెలిపారు. గత జాతర ఏర్పాట్లకు రూ.110 కోట్లు- కేటాయించగా ఈసారి జరిగే జాతరకు రూ.150 కోట్లు- కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రులు సీతక్క, లక్ష్మణ్ కుమార్ లు ధన్యవాదాలు తెలియ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మేడారం జాతరకు వసతులు కల్పిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. పర్యాటక శాఖతో కలిసి జంపన్న వాగును అభివృద్ధి చేస్తామన్నారు. స్మృతి వనాన్ని 29 ఎకరాల్లో ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఆదివాసీ పూజారులతో కలిసి స్మృతివనాన్ని అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. నిధులు మంజూరు చేసినందుకు సీఎం, డిప్యూటీ- సీఎంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. తెలుగు ప్రజల గొప్ప జాతర సమ్మక్క సారలమ్మ జాతర. ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రభుత్వం రూ.150 కోట్లు- మంజూరు చేసిందని సీతక్క తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో రూ.2,200 కోట్ల వ్యయంతో లక్షా 15 వేల 089 పనులను చేపడుతున్నామని మంత్రి సీతక్క వెల్లడించారు. దీనిలో 1630 అంగన్వాడీ భవనాలు, 3157 గ్రామపంచా యితీ భవనాలు, ఇంకుడు గుంతలు, టాయిలెట్లు- తదితర నిర్మాణాలను చేపడుతున్నట్టు- వివరించారు. ఈ పనులను ఆయా నియోజక వర్గాల్లో ప్రజా ప్రతినిధులు ప్రారంభిస్తారని మంత్రి వివరించారు.



# ఎరువుల సరఫరా బాధ్యత కేంద్రానిదే

## రైతుకు బండి సంజయ్ సమాధానం చెప్పాలి

## మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్

**కరీంనగర్, ఆగస్ట్ 21:** తెలంగాణ రైతులకు అవసరమైన ఎరువులు సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. యూరియా సరఫరా కోసం ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, కేంద్రం చుట్టూ తిరిగినా స్పందించకపోవడం దారుణమన్నారు. ఇక్కడున్న కేంద్రమంత్రులు కూడా పట్టించుకోక పోవడం దుర్మార్గమని అన్నారు. రైతుల పట్ల వారికున్న నిబద్ధత ఇదేనా అని ప్రశ్నించారు. కరీంనగర్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా పట్టించుకోవడం లేదు. కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రాతినిథ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారు. రైతులకు జవాబు చెప్పాల్సిన బాధ్యత బండి సంజయ్‌పై ఉందన్నారు. ఎరువుల విషయంలో రైతుల్లో భయాందోళనలు సృష్టించి భారత రాష్ట్ర సమతి నేతలు రాక్షసానందం పొందుతున్నారు. రైతులకు అవసరమైన ఎరువుల్లో 60 శాతం మాత్రమే కేంద్రం నుంచి వచ్చింది. అందువల్లే కొంత ఇబ్బంది కలుగుతోంది. రాష్ట్రం నుంచి ఏదైనా సమస్య వస్తే బాధ్యత వహించడానికి మేం సిద్ధంగా ఉన్నాం అని పొన్నం ప్రభాకర్ అన్నారు.

### ఫ్రస్టేషన్‌లో కేటీఆర్ పిచ్చి మాటలు

మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. ఇంట్లో జరిగే పంచాయితీ వల్ల ఆయన ఫ్రస్టేషన్‌ను బయట చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. థర్డ్ గ్రేడ్ ప్రభుత్వం అంటే ఏంటో కేటీఆర్ చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే కేటీఆర్ చేసిన అవినీతినా? ఆయన అహంకారమా? అనేది చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే తమ ముఖ్యమంత్రినా? ప్రభుత్వమా? అంటూ కేటీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ ది డర్టీ మైండ్ అని.. ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్‌ను సొంత చెల్లినే వ్యతిరేకిస్తోందని.. దాంతో ఆయన మైండ్ కరాబైందని ఎద్దేవా చేశారు. హెలికాప్టర్ వేసుకుని థర్డ్ ఫ్రంట్ అని తిరిగారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ దృష్టిలో ఫస్ట్ గ్రేడ్ అంటే ఏంటో? థర్డ్ గ్రేడ్ ఏంటో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ బండారం సెప్టెంబర్ 9న బయట పడుతుందన్నారు. బీజేపీతో బీఆర్ఎస్ దోస్తానా ఉందో లేదో ఆ రోజు తేలిపోతుందని వ్యాఖ్యానించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తెలుగు బిడ్డకు మద్దతుగా నిలబడతావా? లేదా? అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం అని మంత్రి ఆరోపించారు.

# జాతీయ రహదారిపై ఎమ్మెల్యే అనుచరుల హల్‌చల్

**బెల్లంపల్లి, ఆగస్టు 21:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని కెమికల్ ఏరియా జాతీయ రహదారిపై బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పీఏలు, క్యాడర్ హల్‌చల్ చేశారు. బహిరంగంగా మద్యం సేవిస్తూ డ్యాన్సులు చేస్తూ, చిందులు వేస్తూ కేరింతలు కొట్టారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రభుత్వ పీఏ రామకృష్ణ, డ్రైవర్ మోసిన్, శేఖర్, పీఏ గడ్డం ప్రసాద్, రామకృష్ణ, ఎమ్మెల్యే సన్నిహితుడు రమేష్, యూత్ నాయకుడు శ్యామ్ రోడ్డుపై చిందులు వేశారు. అటువైపుగా వెళ్తున్న వాహన చోదకులు, ప్రజలు భయభ్రాంతులకు గురై ఇబ్బందులు పడ్డారు. నడిరోడ్డుపై మద్యం సేవిస్తూ డ్యాన్సులు చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం మత్తులో చిందులు వేసిన ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో పెద్ద ఎత్తున వైరల్ అవుతోంది. ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జల్సాలు చేసుకోవాలి కానీ ఇలా బహిరంగంగా చిందులు వేయడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# మీకు పలుకుబడి ఉంటే యూరియా తెప్పించండి

## కేంద్రంతో మాట్లాడి రైతుల గోస తీర్చండి

## కాంగ్రెస్‌పై విషప్రచారం మానండి

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి మంత్రి తుమ్మల సవాల్



**హైదరాబాద్, ఆగస్టు 21:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని, యూరియా విషయంలో కావాలనే బీఆర్ఎస్, బీజేపీ విష ప్రచారం చేస్తున్నదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. యూరియా సరఫరాపై బీజేపీ అసత్య ప్రచారం మానుకోవాలన్నారు. ఆ పార్టీ అధ్యక్షుడు రాంచందర్‌రావుకు పలుకుబడి ఉంటే కేంద్రం నుంచి యూరియా తెప్పించాలని డిమాండ్ చేశారు. అయితే ఆయనకు అంత పలుకుబడి ఉందని తాను అనుకోవడం లేదని చెప్పారు. దేశవ్యాప్తంగా యూరియా సమస్య ఉన్నదని తెలిపారు. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో భారతదేశం యూరియాను దిగుమతి చేసుకోలేకపోతున్నదని వెల్లడించారు. యూరియాను దాచుకుని తాము ఏం చేసుకుంటామని ప్రశ్నించారు. పదేపదే రాంచందర్ రావు విమర్శలు సరికాదన్నారు. బాధ్యత గల పదవిలో ఉన్నప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. యూరియాపై కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డితో వ్యక్తిగతంగా మాట్లాడాలన్నారు. కేంద్రాన్ని ఒప్పించి రాంచందర్‌రావు యూరియా తెప్పించాలని కోరారు. యూరియా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున చేయాల్సిందంతా చేస్తున్నామన్నారు. కేంద్రం కూడా సహకరించాలని కోరారు. రాష్ట్రానికి ఆగస్టు వాటా యూరియా ఇవ్వాలని చెప్పారు. అత్యవసరాన్ని గుర్తించి యూరియాను త్వరగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. యూరియాను కనీసం చూడని నేతలు కూడా విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. పెద్దపెద్ద మాటలు మాట్లాడి అభాసుపాలుకావొద్దని సూచించారు. తనను విమర్శించే వారు కేంద్రమంత్రి నడ్డాను అడగవచ్చని చెప్పారు. యూరియా సరఫరాపై అన్ని లెక్కలు ఇస్తున్నానని వెల్లడించారు. రాంచందర్‌రావు అంటే తనకు గౌరవం ఉందని, అబద్ధాలు చెప్పి బీజేపీని బాగుచేయాలంటే సాధ్యం కాదన్నారు. రైతులపై రాజకీయాలు చేసి పార్టీని పెంచుకోలేరని వెల్లడించారు. రాంచందర్‌రావు వాస్తవాలు ఒప్పుకోవాలని హితవుపలికారు.

# ఇండియా కూటమి తీరు దారుణం

## మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 21:** లోక్ సభలో ఇండియా కూటమి వ్యవహరిస్తున్న తీరు దురదృష్టకరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రాజ్యాంగ సవరణను దేశమంతా స్వాగతిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ సవరణ బిల్లు తీసుకొస్తే కాంగ్రెస్ ఎందుకు బాధపడుతోందని ప్రశ్నించారు. కాంగ్రెస్, ఇతర పార్టీల కోసం ఈ బిల్లు తీసుకురాలేదని, అన్ని పార్టీలకు వర్తించేలా బిల్లు తీసుకొచ్చామని కిషన్ రెడ్డి అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మద్దతు ఎవరడిగారని నిలదీశారు. చైనా, ఉక్రెయిన్ నుంచి రావాల్సిన యూరియా కొంత ఆలస్యమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం అడిగినా అడగపోయినా యూరియా ఇస్తామని తెలియజేశారు. 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు వస్తోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# మూసీ సుందరీకరణ పేరుతో దోపిడీ

## మరోమారు రేవంత్‌పై కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ):** మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకోవడానికి సిద్ధమవుతోందని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు మండిపడ్డారు. నాడు కేసీఆర్ ప్రభుత్వం మూసీ అభివృద్ధి కోసం అన్ని ఏర్పాట్లు చేసి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను భారీగా పెంచి దోపిడీకి తెరలేపిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా గోదావరి నీటిని హైదరాబాద్‌కు దగ్గరలోని కొండపోచమ్మ సాగర్‌కు గత ప్రభుత్వం తీసుకొచ్చిందన్న ఆయన.. అక్కడి నుంచి గండిపేట చెరువుకు తరలించడానికి 2022లోనే రూ.1,100 కోట్లతో ఆమోదం తెలిపినట్టు గుర్తు చేశారు. మూసీలోకి చేరే 2000 ఎంఎల్డీ మురుగునీటి శుద్ధి కోసం 36 ఎస్టీపీల నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేసినట్లు- తెలిపారు. నాగోల్ ప్రాంతంలో ఐదు కిలోమీటర్ల మేర సుందరీకరణ పనులు పూర్తి చేయడంతో పాటు ఉప్పల్ భగాయత్‌లో శిల్పారామాన్ని ఏర్పాటు- చేసినట్లు- వివరించారు. మూసీ అభివృద్ధి కోసం అన్నీ సిద్ధం చేసి రూ.16,000 కోట్లతో మాస్టర్ ప్లాన్, డీపీఆర్ తయారు చేస్తే... కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను రూ.1.50లక్షల కోట్లకు పెంచి దోపిడీకి పాల్పడుతోందని కేటీ-ఆర్ ఆరోపించారు. ప్రజాధనం దోపిడీని కచ్చితంగా అడ్డుకుంటామన్నారు.

# ఉప ఎన్నిక వస్తే ఎదుర్కొంటా:తెల్లం

**భద్రాచలం,ఆగస్ట్21 :** తెలంగాణలో పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చేందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సిద్ధమైనట్లు తెలుస్తుంది. సుప్రీంకోర్టు తీర్పుపై న్యాయ సలహా తీసుకున్న స్పీకర్.. 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని నిర్ణయించినట్లు- తెలుస్తుంది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు- వేయాలని బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో.. జూలై 25వ తేదీన విచారణ చేసిన న్యాయస్థానం మూడు నెలల్లో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కు సూచించింది. ఇక, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం మరోసారి చర్చనీయాంశం అయింది. తాజాగా, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ఇస్తారని అంశంపై చర్చ కొనసాగుతుండగా.. ఈ అంశంపై భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ మాట్లాడుతూ.. తనకు ఎటువంటి నోటీసులు రాలేదన్నారు. భద్రాచలంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధంగానే ఉన్నాను.. అటువంటి పరిస్థితి వస్తుందని అనుకోవటం లేదని పేర్కొన్నారు. భద్రాచలం నియోజకవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఎంతో అభివృద్ధి చేస్తున్నాను అని ఎమ్మెల్యే వెంకట్రావ్ పేర్కొన్నారు.

నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...




## సంపాదకీయం




# బీహార్ ఓట్ల తొలగింపు ఒక్కటే సమస్యా?

కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తోంది. కొత్త భవనంలో పాత విధానాలతోనే కార్యక్రమాలు సాగాయి. సరైన చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వానాకాలం సమావేశాలు కూడా యథాలాపంగా సాగాయి. బీహార్ ఓట్ల గొడవతో విపక్షాలు సమస్యలపై చర్చకు పూనుకోలేదు. రాజకీయంగా లబ్ది పొందే క్రమంలో దీనిపై రగడ చేస్తూనే ఉన్నారు. ఇకపోతే రాజకీయ నాయకుల నేరచరిత్రకు సంబంధించిన బిల్లు బుధవారం పార్లమెంట్ ముందుకు వచ్చింది. పదవిలో ఉంటూ ఏదైనా నేరాల్లో ఇరుక్కుని జైలు పాలయితే ఎంతటి పదవిలో ఉన్నా, అది ఉద్వాసన జరిగేలా ఓ చట్టం తీసుకుని వచ్చారు. ఇది అందరికీ సంబంధించినదే. కానీ విపక్షాలు దీనిని కూడా తప్పు పట్టాయి. అంటే రాజకీయ నేతలు నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అన్నది అర్థంకావడం లేదు. చట్టం ఎవరికైనా ఒక్కటే. దీనిపై చర్చించడంలో విపక్షాలు విఫలం అయ్యాయి. బీహార్ ఒక్కటే దేశ సమస్య కాదు. అందుకే గత జూలై 21న సమావేశాలు ప్రారంభం కాగా ఇప్పడి వరకు పెద్దగా చర్చలు సాగలేదు. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలు వారికి కానరావడం లేదు. ప్రధాన సమస్యలపైనా చర్చ చేయలేదు. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాక చరిత్ర సృష్టించే నిర్ణయాలు తీసుకుంటుందని ఆశించారు. కానీ అలాంటి దేమీ కనిపించలేదు. మూడోదఫాలో మరింత సమర్థంగా, మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్న మోడీ వచనాలు ఎక్కడా ప్రతిఫలించడంలేదు. దేశంలో అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు సాగుతున్నాయన్న నమ్మకం కలిగించలేకపోయారు. ప్రజల సమస్యలను విస్తృతంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వడం ద్వారా సమస్యలపై చర్చ జరిపి ఉంటే బాగుండేది. దేశంలో ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పటిష్టమైన ఎన్నికల విధానం కూడా అవసరం ఉంది. ఇవన్నీ చర్చించడం ద్వారా నవ భారతానికి శ్రీకారం చుట్టాలి. 370 ఆర్టికల్‌ను రద్ద చేయడం లాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న మోడీ ప్రభుత్వానికి ఈ నిర్ణయాలు ఏమంత పెద్దవి కాక పోవచ్చు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ఆదర్శ రాజకీయాల కు శ్రీకారం చుట్టాలి. విపక్షాలు కూడా ఉపన్యాసాలకు, రాజకీయ వ్యాఖ్యలకు అలవాటు పడ్డారు. కేవలం బీహార్‌పై వాయిదా తీర్మానం చర్చించాలన్న ధోరణిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మరచారు. అందువల్ల సమస్యలను గుర్తించి చర్చించాలన్న ఆలోచన లేకుండా సాగుతున్నారు. దీనిపై గందరగోళం సృష్టించడం ద్వారా తాము విజయం సాధించామని భావిస్తున్నారు. అధికారం యావలో కాంగ్రెస్ ఇలాంటి చెత్త నిర్ణయాలు సాగిస్తోంది. బీహార్ వ్యవహారం బీహార్లో చర్చించాలి. అక్కడే తేల్చుకోవాలి. లేదా ప్రశ్న రూపంలో పార్లమెంటులో చర్చకు రావాలి. ఇకపోతే దేశహితం కోసం మరిన్ని కఠిన చట్టాలను రూపొందించాలి. చర్చల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఎన్నికల్లో అక్రమాలు నిరోధించేలా నిర్ణయాలు రావాలి. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలి. వారు అప్పుల్లో కూరుకుపోకుండా బతికేలా నిర్ణయాలు ఉండాలి. కానీ అలాంటి ప్రయత్నాలు కానరావడం లేదు. అలాగే పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచడం... గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం కూడా అత్యావశ్యకమే. గవర్నర్ వ్యవస్థ ఈ మధ్యకాలంలో రాజకీయాంగా దుమారం రేపుతోంది. అలాగే ఖజానాపైనా భారీగా భారం పడుతోంది. గవర్నర్ వ్యవస్థలేని రాజ్యాలను నడుపుకోవాల్సి ఉంది. అలాగే ఎప్పుడో 50 ఏళ్ల క్రితం ఉన్న జనాభాకు అనుగుణంగా పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 542 సీట్లతోనే కొనసాగిస్తున్నాం. ఈ క్రమంలో లోక్‌సభ, రాజ్యసభలతో పాటు, అసెంబ్లీల్లో సీట్ల సంఖ్య పెరగాల్సి ఉంది. వాటిని ప్రస్తుత జనాభాకు అనుగుణంగా పెంచుకోవాల్సిందే. కనీసం వేయి సీట్లు ఉంటేనే ఇప్పుడున్న జనాభాకు తగిన ప్రాతినిధ్యం దక్కదు. 140కోట్లు ఉన్న జనాభాకు అనగుణంగా పార్లమెంట్ సీట్లను పెంచుకోవాలి. అలాగే దేశానికి అనవసర వ్యవస్థగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి. పంచాయితీల్లో ఎంపిటిసిలు,జడ్పీటీసిల వ్యవస్థను ఎత్తేయాలి. పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను దేశ, రాష్ట్రాల జనాభాకు అనుగుణంగా పునర్వ్యవ స్థీకరణ జరగాలి. ఒకేదేశం, ఒకే చట్టం కోసం కసరత్తు జరుగుతున్న వేళ ఇలాంటి కీలక నిర్ణయాలు కూడా జరగాలి. ఇలాంటి అంశాలపై పార్లమెంటులో చర్చించివుంటే బాగుండేది. ఇకపోతే ఎపిలో కాకినాడను ఆనుకుని ఉన్న యానాంను పాండిచ్చేరిలో కాకుండా ఎపిలో విలీనం చేయడంపై ఇంతవరకు ఏ ఒక్కరూ ఎక్కడా ప్రస్తావించడం లేదు. దీంతో ప్రజలకు కూడా పాలనా కేంద్రం దగ్గర కాగలదు. దీనిపై పాలకులు ఎందుకనో డిమాండ్ చేయడం లేదు. ఇలాంటి వాటిని చర్చిస్తే మంచిది. ఇందుకోసం పార్లమెంటులో చర్చించాలి. వ్యవస్థల ద్వారా మేలు జరగాలి. ఉపయోగం కలగాలి. అంతేకానీ గుదిబండగా మారరాదు. అలాగే ఆర్థిక భారంగా కూడా మారరాదు. ఇప్పుడు ఎన్నికల సంస్కరణలతో పాటు రాజకీయ వ్యవస్థల పైనా విచారణ జరగాలి. గవర్నర్లు బిల్లుల తొక్కి పెట్టడంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది.ఇలాంటి వాటిని కూడా చర్చించాలి. అమిత్ షా ప్రవేశ పెట్టిన బిల్లులపైనా విపక్షాలు చర్చించాలి. తప్పులుంటే నిలదీయాలి. అంతేగాని గుడ్డిగా వ్యతిరేకించడం తగదు. అప్పుడే పార్లమెంట్ ఔన్నత్యం నిలుస్తుంది. అంతేగానీ తమకు అనుకూలంగా లని విషయాలపై అల్లరి చేయడం ద్వారా ప్రజలను అవమానపర్చరాదు.

# ఉపరాష్ట్రపతి పదవికి సుదర్శన్‌రెడ్డి నామినేషన్

- నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, ఖర్గే



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 21:** విపక్ష ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ అగ్ర నేతల సమక్షంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు ఇండియా కూటమి నేతలు హాజరయ్యారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి నామినేషన్‌ను బలపరుస్తూ సోనియా సహా 20 మంది ఎంపీలు సంతకాలు చేశారు. మరోవైపు అధికార ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ బుధవారం నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ పలువురు కేంద్ర మంత్రుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ ఏర్పడిన ఉపరాష్ట్రపతి పదవికి సెప్టెంబర్ 9న ఎన్నిక జరగనుంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛన ప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నికలో తమ ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి పేరును విపక్ష ఇండియా కూటమి ప్రకటించడంతో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏలో ముఖ్యంగా దక్షిణాది భాగస్వామ్య పక్షాలలో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని, దేశంలోని ప్రముఖ న్యాయకోవిదుడిని తమ ఉమ్మడి అభ్యర్థిగా ఇండియా కూటమి ప్రకటించి తాము ఈ ఎన్నికల్లో లాంఛనంగా పోటీ చేయడం లేదన్న సందేశాన్ని ఎన్‌డీఏకి బలంగా పంపించాయి. లోక్‌సభ, రాజ్యసభలో అధికార ఎన్‌డీఏ కూటమికి అనుకూలంగా సంఖ్యాబలం స్పష్టంగా కనపడుతున్నప్పటికీ వ్యూహాత్మకంగా తాము ఎంపిక చేసిన అభ్యర్థితో కొన్ని రాజకీయ పార్టీలు పునరాలోచనలో పడే అవకాశం లేకపోలేదని ఇండియా కూటమి అంచనా వేస్తోంది. ఇది సైద్ధాంతక సమరమని డీఎంకే ఎంపీ కనిమొళి అభివర్ణించారు.నలుగురు రాజ్యసభ సభ్యులున్న భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ఉప రాష్ట్రపతి అభ్యర్థిపై తన వైఖరిని ఇంకా నిర్ణయించలేదు. ఈ ఎన్నికలో ఎవరికి మద్దతు ఇవ్వాలన్న అంశంపై పార్టీ అధ్యక్షుడు కే చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్‌సీపీ తాను ఎన్‌డీఏ అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది. తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలన్న ఇండియా కూటమి అభ్యర్థనను ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి తిరస్కరించారు. తాము ఎన్‌డీఏ అభ్యర్థికే మద్దతు ఇవ్వనున్నట్లు తెలిపారు. రాజ్‌నాథ్ సింగ్ తమను సంప్రదించారని, ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు ఇస్తామని సుబ్బారెడ్డి చెప్పారు. ఒడిశాకు చెందిన బిజూ జనతా దళ్(బీజేడీ) ఉప రాష్ట్రపతి ఎన్నికలలో తమ వైఖరిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. మద్దతు కోసం నవీన్ పట్నాయక్ పార్టీని ఇండియా కూటమి ఇప్పటివరకు సంప్రదించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# ఢిల్లీ సిఎం రేఖాగుప్తాకు జడ్ ప్లస్ భద్రత

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 21 :** ఢిల్లీ సిఎం రేఖాగుప్తాపై దాడితో పరిణామాలు వేగంగా మారాయి. ఢిల్లీ పోలీస్ కమిషనర్‌ను మార్చడంతో పాటు సిఎం రేఖకు జడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పించారు. ఈ క్రమంలో దిల్లీ నూతన పోలీస్ కమిషనర్‌గా 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి సతీశ్ గోల్చా నియమితులయ్యారు. ప్రస్తుత సీపీ శశి భూషణ్ కుమార్ సింగ్ స్థానాన్ని ఆయన భర్తీ చేయనున్నారు. సీఎం రేఖా గుప్తాపై దాడి జరిగిన మరుసటి రోజే ఈ పరిణామం చోటుచేసుకుంది. గోల్చా ప్రస్తుతం దిల్లీ జైళ్ల డీజీగా విధులు నిర్వహిస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి ఆయన నియామకం అమల్లోకి వస్తుందని, తదుపరి ఆదేశాలు వచ్చే వరకు కొనసాగుతుందని హోంశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ప్రతివారం నిర్వహిస్తున్న 'జన్ సున్వాయ్'లో రేఖా గుప్తాపై దాడి జరిగిన విషయం తెలిసిందే. ఫిర్యాదుదారు ముసుగులో వచ్చిన దుండగుడు.. పత్రాలను అందిస్తూ సీఎంపై ఒక్కసారిగా దాడికి తెగబడ్డాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు దుండగుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని గుజ రాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన ఆటో డ్రైవర్ సకారియా రాజేశ్‌భాయ్ ఖిమ్జిభాయ్(41)గా గుర్తించారు. నింది తుడిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. ఢిల్లీలోని వీధి కుక్కలను తరలిస్తున్నారనే కోపంతోనే తాను ఈ దాడికి పాల్పడినట్లు నిందితుడు పోలీసులకు చెప్పినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఆమె అధికారిక నివాసం, క్యాంప్ కార్యాలయంలో కూడా పారామిలిటరీ బలగాలకు చెందిన విఐపి సెక్యూరిటీ గ్రూప్(విఎస్‌జి) భద్రత క ల్పించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలతో ఢిల్లీ ముఖ్యమంత్రి భద్రత బాధ్యతలను సిఆర్‌పిఎఫ్ తీసుకుంది. ఆమెకు జెడ్ కేటగిరి భద్రత కల్పించారు. ఇప్పుడు ఆమెకు 24 గంటల పొడవునా పాతిక మంది సిఆర్‌పిఎఫ్ కమాండోలు భద్రత కల్పిస్తున్నారు. సిఆర్‌పిఎఫ్ అస్సాం సిఎం హిమంత బిశ్వ శర్మ, పశ్చి మ బెంగాల్, సిక్కిం, బీహార్, కర్ణాటక గవర్నర్లు వంటి హైప్రొఫైల్ వ్యక్తులకు కూడా భద్రత కల్పిస్తోంది. ఇది లావుండగా 26వ ఢిల్లీ పోలీస్ కమిషనర్‌గా సీనియర్ ఐపిఎస్ అధికారి సతీశ్ గోల్చా నియమితులయ్యారు. దీనికి సంబంధించి హోం వ్యవహారాల మంత్రిత్వ శా ఖ గురువారం ఉత్తర్వులు జారీచేసింది. గోల్చా ప్రస్తుతం తీహార్ జైలు డైరెక్టర్ జనరల్‌గా ఉన్నారు. ఆయన గతంలో ఢిల్లీ పోలీస్ డిసిపి, జాయింట్ సిపిగా కూడా పనిచేశారు. ఆయన ఎస్‌బికె సింగ్ స్థానంలో ఢిల్లీ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టబోతున్నారు.

# పార్లమెంట్ సమావేశాలు నిరవధిక వాయిదా

## బీహార్ సర్ వ్యవహారంతో చర్చలకు మంగళం

## విపక్షాల తీరుపై స్పీకర్ ఓం బిర్లా అసహనం



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 21:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు గురువారం నిరవధికంగా వాయిదా పడ్డాయి. నెలరోజుల ఈ సమావేశాలు ఆరంభం నుంచి కీలకమైన చర్చలకు వీల్లేకుండా, అత్యంత కీలకమైన ప్రజా సమస్యల ప్రస్తావన లేకుండా ముగిశాయి. సెషన్ జులై 21న ఆరంభం అయింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల సంబంధిత ఓటర్ల జాబితా సవరణల (సర్) అంశం ఆది నుంచి అంతం వరకూ వివాదాస్పదం అయింది. ఈ సర్ పక్రియ ద్వారా పెద్ద ఎత్తున ఓట్లచోరీ జరిగిందని, దీనిపై ముందుగా చర్చ జరగాల్సిందే నని కాంగ్రెస్ సారథ్యంలో ఆప్ మినహా ఇతర పార్టీలు ఒక్కటిగా నిలిచి పట్టుపట్టాయి. అయితే ఎన్నికల సంఘం వ్యవస్థాగత అంశం. పైగా దీనిపై విచారణ ఇప్పుడు కోర్టు పరిధిలో ఉంది కాబట్టి ప్రస్తావన కుదరదని ప్రభుత్వం స్పష్టం చేయడంతో ఉభయ సభలు దాదాపుగా ప్రతి రోజు వాయిదా పడుతూ వచ్చాయి. సభ్యుల నినాదాలు, పరస్పర ఆరోపణల నడుమ చివరికి వాకౌట్ల మధ్యనే ప్రభుత్వం 14 బిల్లులను ప్రవేశపెట్టింది. వీటిలో 12 బిల్లులకు ఆమోదం దక్కింది. అత్యంత కీలమైన బిల్లులు కూడా ఆమోదం పొందాయి. దేశంలో ఆన్‌లైన్ గేమ్స్, సంబంధిత యాప్స్‌పై నిషేధ బిల్లు , సముద్ర జలాల రవాణా సంబంధిత బిల్లు ఆమోదం పొందాయి. రెండు సభలలోనూ సర్ ఎటు-వంటి చర్చకు వీలులేకుండా అజెండాలకు అడ్డం పడింది. గురువారం చివరి రోజున ఉదయం 11 గంటలకు ముందుగా లోక్‌సభ ఓ సారి సర్ అంశంపైనే వాయిదా పడింది. తరువాత 12 గంటకు కూడా ఇదే పరిస్థితి సాగింది. మధ్యాహ్నం తరువాత స్పీకర్ ఓం బిర్లా లాంఛనపూర్వకంగా ఈ సెషన్ ముగింపు ప్రసంగం చేసి తరువాత సభ నిరవధిక వాయిదా విషయాన్ని ప్రకటించారు. ఇక ఎగువసభ రాజ్యసభ కూడా చివరి రోజున కూడా సర్ వివాదంపై గందరగోళం నడుమ నిరవధికంగా వాయిదా పడింది. సభలో అంతకు ముందు గందరగోళం నడుమ ఎటు-వంటి చర్చ లేకుండానే ఆన్‌లైన్ గేమ్స్ నిషేధం బిల్లు ఆమోదం పొందింది. పలు కీలక విషయాలపై చర్చకు వీల్లేకుండా పోయిందని ఇది బాధాకరం అని రాజ్యసభ ఉపాధ్యక్షులు హరివంశ్ ఆవేదన వ్యక్తం చేశారు. సభ ఈ విధంగా సాగినందుకు బాధపడుతూ నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు- తెలిపారు. అయితే విపక్షాల తీరును స్పీకర్ ఓంబిర్లా తప్పు పట్టారు. చర్చలకు అవకాశం లేకుండా గందరగోళం సృష్టించే ప్రయత్నం చేశారని అన్నారు



# భారత్‌లో పెట్టుబడులు పెట్టండి

## విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ, ఆగస్టు21:** భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని రష్యా కంపెనీలకు భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఆహ్వానం పలికారు. తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరుచుకోవాలన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని.. లేదంటే అధిక పన్నులు విధిస్తామని భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు దిగుతున్న నేపథ్యంలో జయశంకర్ రష్యా పర్యటన కొనసాగుతోంది. రష్యాలో పర్యటిస్తున్న జైశంకర్.. రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్‌తో భేటీ అయ్యారు. వాణిజ్యం, ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక అంశాలపై చర్చలు జరిపారు. భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు రష్యా, భారత్‌లు కొత్త మార్గాలు అన్వేషించాలని ఈ సందర్భంగా జయశంకర్ పిలుపునిచ్చారు. ఇరుదేశాలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవడంతోపాటు వివిధ అంశాల్లో సహకరించుకోవాలని జైశంకర్ అన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని చెప్పిన జయశంకర్.. మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలతో విదేశీ వాణిజ్యానికి భారత్ కొత్త ద్వారాలు తెరిచిందన్నారు. భారత్‌లో రష్యా కంపెనీల వ్యాపార విస్తరణకు ఇది మరింత దోహదం చేస్తుందన్నారు. కాగా, ఈ ఏడాది చివరన భారత్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటించనున్నారు.

# ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు పాస్



**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు2025 ఎట్టకేలకు పార్లమెంట్‌లో పాసైంది. గురువారం రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. విపక్షాలు తీవ్ర ఆందోళన చేపడుతున్న నేపథ్యంలోనే బిల్లును పాస్ చేశారు. ఎటువంటి చర్చ లేకుండానే బిల్లుకు పచ్చజెండా ఊపారు. కేంద్ర ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఆన్‌లైన్‌లో జరిగే అన్ని రకాల మనీ గేమ్స్‌ను నిషేధిస్తూ ఈ బిల్లును రూపొందించారు. అయితే ఈ బిల్లు ద్వారా ఈస్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషల్ గేమింగ్‌ను మాత్రం ప్రమోట్ చేస్తున్నారు. విపక్ష సభ్యులు ఇచ్చిన సవరణలను తోసిపుచ్చుతూ.. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు బుధవారం లోక్‌సభలో క్లియరెన్స్ దక్కిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్ మనీ గేమ్స్, బ్యార్ బ్యాంక్స్, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు చెందిన వాణిజ్య ప్రకటనపై కూడా నిషేధం విధించారు. డబ్బులు డిపాజిట్ చేసి ఆన్‌లైన్ మనీ గేమ్స్ ఆడే విషయం తెలిసిందే. గెలిస్తే ఎక్కువ డబ్బులు వస్తాయన్న ఆశతో ఈ క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతోంది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
22 ఆగస్టు 2025


# ప్రారంభమైన రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు

- వైభవంగా పల్లకి సేవ
- 23న రథోత్సవం



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 21 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం వెంకటాయపల్లిలో ఊర గుట్టపై వెలసిన శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు గురువారం రాత్రి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతి ఏడాది స్వామివారి బ్రహ్మోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా స్వామివారి బ్రహ్మోత్సవాలకు గ్రామస్థులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవాల మొదటి రోజు గురువారం రాత్రి స్వామివారి పల్లకి సేవ పూజా కార్య క్రమాన్ని సాంప్రదాయ రీతిలో భక్తిశ్రద్ధలతో గ్రామ-స్తులు ఘనంగా నిర్వహించారు. అలాగే ఈనెల 22న ప్రభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 22 రాత్రి స్వామివారి రథోత్సవాన్ని నిర్వహించనున్నారు. స్వామివారి ఉత్సవాల సందర్భంగా దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ బల్బులతో శోభాయమానంగా అలంకరించారు. స్వామివారిని రకరకాల పూలు, వివిధ రకాల ఆభరణాలతో ముస్తాబు చేసి పలు పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దేవస్థానం చైర్మన్, పాలకమండలి సభ్యులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఈ బ్రహ్మోత్సవాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

# కరెంట్ షాక్ ఘటనలో ఆరుగురు మృతి

- రామంతపూర్ ఘటనలో మృతుల కుటుంబాలను పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే
- గాయపడ్డ వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే
- కోటి రూపాయల నగదు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాడ్ చేసిన బండారి లక్ష్మారెడ్డి



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 21 :** రామంతాపూర్ కరెంట్ షాక్ ఘటనలో ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధితులకు న్యాయం చేయాలంటూ వారు కోరడం జరిగింది. గోకుల్ నగర్ లో శ్రీకృష్ణ శోభాయాత్రలో విద్యుత్ షాక్ తో ఐదుగురు మృతి చెందడం బాధాకరం అని ఎమ్మెల్యే తెలిపారు. మృతులు రాజేంద్రరెడ్డి, వికాస్, శ్రీకృష్ణ, శ్రీకాంత్, సురేష్ యాదవ్ ల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు అలాగే గాయపడ్డ వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి అని ఆయన అన్నారు వారు కోలుకునే వరకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. వారికి అన్ని విధాలా అండగా ఉంటాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నీ భక్తులను చల్లంగా చూడు తల్లి...



## కోలాన్ గూడా గ్రామంలో.. కురుమ సంఘం అధ్యక్షుడు బండ వేణు ఆధ్వర్యంలో బోనాలు

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 21:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కొలన్ గుడా గ్రామంలో.. కురుమ సంఘం అధ్యక్షులు బండ వేణు మాట్లాడుతూ.... గ్రామ దేవతలకు బోనాలు సమర్పించడం జరిగింది పోచమ్మ తల్లి మరియు మార్గమ్మ తల్లికి బోనాలు ఘనంగా గ్రామ ప్రజలందరూ సమర్పించుకోవడం జరిగింది గ్రామ దేవతల ఆశీస్సులు గ్రామ ప్రజలందరూ పైన ఉండాలని కుర్మా సంఘం అధ్యక్షుడు బండ వేణు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో.. బండ రాజు. బండ మహేష్ రాసుల, శ్రీశైలం, గౌర బీరప్ప, శ్రీశైలం, శేకర్., శ్రీకాంత్ ,%౦% సోమ, రాజు, సోమ, జగన్, పోతురాజ్ ప్రశాంత్ గౌడ్, పోతురాజు శేకర్గోరికెళ్ళ బీరప్ప గౌడ్,గ్రామ పెద్దలు య-ువకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# ప్రభుత్వం ముందస్తు చర్యలతో నష్టాన్ని తగ్గించాం

- వరద పరిస్థితులను ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది..
- కాళేశ్వరం పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ప్రజల ముందు పెడతాం..
- రాష్ట్ర రెవెన్యూ ,గృహ నిర్మాణ ,సమాచార శాఖ ,విపత్తు నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..

**నేటి సాక్షి పాలేరు , ఆగస్ట్ 21 :** పాలేరు నియోజకవర్గంలో , అలాగే రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎలాంటి పరిస్థితులను ఎదుర్కోవడానికైన రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార ,విపత్తు నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.. గురువారం కూసుమంచి మండల కేంద్రంలోనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.. రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. ఎలాంటి పరిస్థితులను అయిన ఎదుర్కోవడానికి ప్రభుత్వం సర్వం సిద్ధంగా ఉందని అన్నారు.. ఇప్పటికే విపత్తు నిర్వహణ కింద ప్రతి జిల్లాకు కోటి రూపాయలు మంజూరు చేసినట్టు తెలిపారు.. గోదావరి నదికి కూడా ఎగువ రాష్ట్రాల్లో బారీ వర్షాల కారణంగా వరద పోటెత్తడంతో 52 అడుగుల వరకు నీరు ప్రవహిస్తుందని , గురువారం సాయంత్రం వరకు వరద ఉధృతి తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపినట్టు చెప్పారు.. ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంతో వరద వలన ప్రాణ , ఆస్తి నష్టం తక్కువగా ఉందని తెలిపారు.

### యూరియా సరఫరాపై రైతులకు అపోహ వద్దు..

రైతులకు యూరియాను రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో అందిస్తుందని యూరియా సరఫరా కొరత లేకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు.. రైతులకు యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు చేశారు.. రైతులు కూడా తమకు అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేయొద్దని ఆయన కోరారు.. బీజేపీ నాయకులు చెప్పేది ఒకటి చేసేది ఒకటి అని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే యూరియా సరఫరాపై



మాట్లాడినట్లు తెలిపారు. కూసుమంచి మండల కేంద్రంలో ఎరువుల గోడౌన్ లేకపోవడం వలన ఇబ్బందులు పడుతున్న విషయం పై అధికారులతో మాట్లాడారు. త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు .. అలాగే కాళేశ్వరం కమిషన్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ప్రజల ముందు పెడతాం.. కాళేశ్వరం ప్రాజెక్టు విషయం లో తప్పు చేసినవారు ఎంత పెద్ద వారున్న తప్పించుకోలేరని ,చట్టం తన పని తాను చేస్తుందని అన్నారు..

# యూ స్ పి సి మహాధర్నాను విజయవంతం చేయండి

**నేటి సాక్షి మహబూబాబా ద్ నరసింహుల పేట భూక్యా రవి నాయక్ ఆగస్టు 21 :** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి అని డిమాండ్ చేస్తూ ఈ నెల 23 వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ దర్నాచౌక్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (ఉసపీసీ) మండల సమావేశం గురువారం రోజు స్టీరింగ్ కమిటీ సభ్యులు వై.క్రాంతి కుమార్, యూ.వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు పి.విష్ణువర్ధన్ రెడ్డి గారు ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.విష్ణువర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నందున మహా ధర్నాకు పిలుపునివ్వడం జరిగింది అన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లు సీపీస్ విధానాన్ని రద్దు చేయాలి.317 గో బాధిత ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలి.ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించి మెమో ,డే డియో పోస్టులు భర్తీ చేయాలి.ప్రాథమిక పాఠశాలల్లో 5571 పి స్ హ ఎం పోస్టులు మంజురుచేసి బి.ఈ డి మరియు డి ఈడీ అర్హత గల ఉపాధ్యాయులతో నింపాలి. మోడల్ స్కూల్,కేజీబీవీవ్ టీచర్లు, ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి అన్నారు.ఈ ధర్నాలో ఉపాధ్యాయులందరూ పాల్గొని విజయవంతం చేయాలి అన్నారు

# "ఘనంగా శ్రీ ముత్యాలమ్మ తల్లి కి బోనాలు"

### అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో భక్తులు శ్రావణమాస ఆఖరి గురువారం అధిక సంఖ్యలో హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా కమిటీ వారందరూ ఆలయ పునర్నిర్మాణానికి దాతలు సుమారు రూ.69 లక్షలు హామీ ఇచ్చారు. సుమారు రూ.55 లక్షలు వొచ్చినట్లు, రావలసినవి సుమారు రూ.14 లక్షలు ఉన్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఇంకా ఆలయ నిర్మాణంకు రూ.30లక్షలు ఖర్చుతో ఉన్నట్లు, కావున దాతలు ముందుకోచ్చి, గుడి నిర్మాణంలో భాగస్వాములు కావాలని, ఇచ్చిన దాతలు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇంకా దాతలు ముందుకు రావాలని ఆలయ కమిటీ అధ్యక్షులు కోల సైదులు ముదిరాజు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెరుగు రోశయ్య, బంటు సైదులు, బంటు శ్రీను, కోలా శ్రీను, లింగంపల్లి శ్రీనివాసు, కొంక వెంకన్న, లింగంపల్లి మట్టయ్య, కోల వెంకన్న, బంటు రమేష్, కోల రాంబాబు, నక్క శేఖర్, అవదారపు ఈదయ్య, పద్మ, విజయ, కొంక నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

# సిడిసిఏ మాజీ కార్యదర్శి వేణుగోపాల్ నాయుడు మృతి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి, ఆగస్టు 21:** చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి గాలి వేణుగోపాల్ నాయుడు అనారోగ్యం కారణంగా గురువారం మృతి చెందారు. శుక్రవారం మధ్యాహ్నం దేవేంద్ర థియేటర్ సమీపంలో గల హరిశ్చంద్ర స్మశాన వాటిక నందు దహన క్రియలు నిర్వహించనున్నారు. ఆయన జిల్లా క్రికెట్ అసోసియేషన్ లో దాదాపు 12 సంవత్సరాల పాటు అనేక సేవలు అందించడమే కాక, క్రికెట్ అభివృద్ధికి ఎంతో దోహదపడ్డారు. వేణుగోపాల్ నాయుడు ఆకస్మికంగా మరణానికి పలువురు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ, చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్ కుమార్, సిడిసిఏ కార్యదర్శి రవి, కోశాధికారి గిరి ప్రకాష్, ఉపాధ్యక్షులు శ్రీనివాసమూర్తి, శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ సతీష్ యాదవ్, సభ్యులు మురళి యాదవ్, కోలా హరిప్రసాద్, దివాకర్, రవి, మార్కండేయులు, సత్య శ్రీనివాస్, గాలి వేణుగోపాల్ నాయుడు, శివప్రసాద్, రమణ, ప్రకాష్, కోచ్ లు సునీల్, చిన్నబాబు, అనిత, చంద్రిక, సీనియర్ క్రికెటర్ అంపైర్ సుదర్శన్, పలువురు క్రికెట్ క్రీడాకారులు ఆయనకు నివాళులర్పించారు.

# 'రణం' ఎడిటర్ ఆకుల మల్లికార్జున్ కు రాష్ట్ర సహాయ కార్యదర్శి పదవి



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సీనియర్ జర్నలిస్టు, 'రణం' దినపత్రిక ఎడిటర్ ఆకుల మల్లికార్జున్‌కి వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పదవి దక్కింది. రాష్ట్ర అధ్యక్షులు రాణా ప్రతాప్ రజ్జు భయ్యా గురువారం ఆకుల మల్లికార్జున్‌కి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా రంగంలో మల్లికార్జున్ చేసిన కృషి, జర్నలిస్టుల హక్కుల సాధనలో చూపిన పోరాట స్ఫూర్తి దృష్ట్యా ఈ పదవి లభించిందని అన్నారు.ఆకుల మల్లికార్జున్‌ను సహచర జర్నలిస్టులు, వివిధ మీడియా సంఘాలు అభినందనలు తెలుపుతున్నారు. నూతన పదవిలో జర్నలిస్టుల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానని మల్లికార్జున్ హామీ ఇచ్చారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# విద్యుత్ షాక్ తో మహిళా మృతి



**నేటి సాక్షి నారాయణపేట, ఆగస్టు 21 :** నారాయణపేట నియోజకవర్గం లోని మరికల్ మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం అనంతమ్మ(50) అనే మహిళ బట్టలు విస్తిరి చేస్తుండగా విద్యుత్ షాక్ తో అనంతమ్మ ఆకడికక్కడే మృతి చెందినట్లు గ్రామ-స్తులు తెలిపారు. ఇట్టి విషయాన్ని గ్రామస్తులు మరికల్ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం మేరకు మరికల్ ఎస్సై రాములు ఆధ్వర్యంలో పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

# గెల్లు శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి,వేమనపల్లి :** బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు వేమనపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోలి వేణు మాధవ్ రావు ఆదేశాల మేరకు మండల బిఆర్ఎస్వి అధ్యక్షులు బుర్ర రమేష్ బిఆర్ఎస్వి నాయకులతో కలిసి కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో చెన్నూరి ప్రసాద్, ఇరుగురాల రజోక్, చెన్నూరు సంతోష్, మోతె రవీందర్, దున్న పవన్, పోశెట్టి, ఎనుముల శ్రీకాంత్, తోకల శ్రీకాంత్, చిగురాల రవి బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతులు నానో యూరియాను ఉపయోగించాలి



**నేటి సాక్షి నల్లబెల్లి ప్రతినిధి ఆగస్టు 21 :** నల్లబెల్లి మండల కేంద్రంలో రైతు వేదికలో ఫర్టిలైజర్కు సంబంధించిన ప్రోగ్రెసివ్, రైతులతో మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బన్న రజిత నానో యూరియా వాడకం గురించి వివరాలు తెలియజెప్పి, మొక్కజొన్నకు యూరియాను తగిన మోతాదులో వాడాలని సూచించారు. అలాగే యూరియా పంపిణీపై రైతుల సూచనలు, సలహాలు కూడా స్వీకరించబడ్డాయి.మండల తహసీల్దార్ ప్రతి గ్రామాన్ని సొసైటీకి ట్యాగ్ చేయడం జరిగిందని, గ్రామాల వారిగా రైతులు యూరియా కోసం సొసైటీ వద్దకు రావలసిన అవసరం ఉందని వివరించారు. రైతులు యూరియా కోసం వచ్చే ముందు తమ పంటల ఆరోగ్య దీపిక కార్డులు తీసుకొని రావాలని కూడా తహసీల్దార్ అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల తహసీల్దార్ ముప్పు కృష్ణ , మండల వ్యవసాయ అధికారి బన్న రజిత , ఎస్సై గోవర్ధన్, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

# నకిలీ బ్యాంక్ ఖాతాల తో సైబర్ క్రైమ్

- స్టాక్ మార్కెట్, ఇన్వెస్ట్మెంట్ పేరుతో రూ.74 లక్షల మోసం

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లాలో సైబర్ నేరగాళ్ల హవా కొనసాగుతోంది. కోరుట్ల, జగిత్యాల పట్టణాలకు చెందిన ఇద్దరు బాధితులు 'బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్' పేరుతో సైబర్ మోసానికి బలి కాగా, వారి ఖాతాల నుంచి మొత్తం రూ.74 లక్షలు గల్లంతైన ఘటన వెలుగుచూసింది. ఈ ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించిన పోలీసులు స్పెషల్ ఆపరేషన్ చేపట్టి బెంగళూరులో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

**బాధితుల ఫిర్యాదు- సైబర్ క్రైమ్ లో దర్యాప్తు :** కోరుట్లకు చెందిన బాధితుడు తన ఖాతా నుంచి 53 లక్షలు, జగిత్యాల పట్టణానికి చెందిన మరో వ్యక్తి రూ. 21 లక్షలు కోల్పోయారు. మోసపోయామని గ్రహించిన వారు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శికాగోయల్, జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ల ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ ఆధ్వర్యంలో స్పెషల్ టీమ్ ఏర్పాటైంది. కోరుట్ల సీఐ సురేష్, బుగ్గారం ఎస్సై సతీష్, సైబర్ క్రైమ్ ఎస్సైలు కృష్ణ, దినేష్ కుమార్ లతో కూడిన బృందం లోతైన విచారణ ప్రారంభించింది.

**బెంగళూరులో నిందితుల అరెస్ట్ :** స్టాక్ మార్కెట్, బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ పేరుతో జరుగుతున్న మోసాలకు సంబంధించిన బ్యాంక్ ఖాతాలను గుర్తించిన పోలీసులు, నిందితులు బెంగళూరులో ఉన్నట్టు నిర్ధారించి అక్కడికి వెళ్లి పక్కా ప్రణాళికతో ముగ్గురినీ అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఈ నిందితులు కలకత్తా ముఠా ద్వారా ట్రాన్సాక్షన్లు జరుపుతున్నట్టు బయటపడింది.

**అరెస్టైన నిందితులు వీరే.!** నాగేంద్ర ప్రసాద్ హెచ్.జి. (45) యేలహంక, బెంగళూరుకు చెందిన ఇతనుసులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో సహచరుడు అన్వర్ సూచనలతో కలకత్తా గ్యాంగ్ తో కలసి బిజినెస్ అండ్ ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ పేరుతో మోసాలకు శ్రీకారం చుట్టారు.సోలార్ కంపెనీ ఉద్యోగి.వీరు డబ్బులు సులభంగా సంపాదించాలనే ఉద్దేశంతో ఇతరుల పేర్లపై బ్యాంక్ ఖాతాలను ఓపెన్ చేసి, ఆ ఖాతాలను సైబర్ నేరగాళ్లకు విక్రయించారు.వచ్చిన డబ్బులను జల్సాలకు వాడుకున్నారు.వీరి పై ఎన్.సిఆర్.పి పోర్టల్ లో 22 కేసులు నమోదయ్యాయి.వీరివద్ద నుంచి మొబైల్ ఫోన్లు, బ్యాంక్ అకౌంట్ బుక్స్, చెక్ బుక్స్ స్వాధీనం చేసుకున్నారు.ఈ ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

# దాతల సహకారం అభినందనీయం

- కాంప్లెక్స్ ప్రధానోధ్యాయులు రాయల వీరస్వామి...
- భవిష్యత్తులో కూడా మా సహకారం అందిస్తాం ..
- బీమవరుపు పుల్లారావు



**నేటి సాక్షి పాలేరు, ఆగస్ట్ 21 :** ప్రభుత్వ పాఠశాలకు దాతల సహకారం అభినందనీయమని కాంప్లెక్స్ ప్రధానోధ్యాయులు రాయల వీరస్వామి అన్నారు. గురువారం మండల పరిధిలోని తుర్కగూడెం పాఠశాలలో దాతలు అందించిన డ్యూయల్ డెస్క్ బెంచీలు, గ్రీన్ బోర్డులను ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ.. సుమారు లక్షన్నర రూపాలయలు ఖర్చు చేసి విద్యార్థులు కూర్చోడానికి బెంచీలు, గ్రీన్ బోర్డులు అందించి తమ దాతృత్వం చాటుతూ పాఠశాలలు, విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ప్రకాశ్ ప్రాజెక్ట్ అధినేతలు బత్తినేని ప్రకాశ్,స్వాతి లు బీమవరపు పుల్లారావు ద్వారా అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బీమవరుపు పుల్లారావు మాట్లాడుతూ తాను కూడా గవర్నర్ స్కూల్ లో చదివాము అని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లు బలోపేతం ద్వారానే మాత్రమే అన్ని వర్గాల విద్యార్థులకు మంచి చదువులు అందుతాయి అని తెలిపారు. రాబోయే కాలంలో కూడా తమ కుటుంబం నుంచి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.విద్యార్థులు బాగా చదివి పాఠశాల, తల్లిదండ్రులు, దాతలు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు . అనంతరం ఈ సందర్భంగా పుల్లారావును స్కూల్ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం నరేంద్ర, వై విక్రమ్, కే బాబ్జి, ఎంఏ జబ్బార్, ఏఏపీసీ చైర్ పర్సన్ వరలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, ఉపాధ్యాయులు సీహెచ్ సుభాషిణి, రాధిక, సీఆర్పీలు వెంకటేశ్వర్లు, జాఫర్ , గ్రామస్తులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# బీసీల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేద్దాం



- బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 25న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య హైద్రాబాద్ ఇందిరాపార్కు లో నిర్వహించిన బీసీల సత్య గ్రహం దీక్ష కు బీసీ లందరూ తరలిరావాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం బిసి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలను రాజకీయ పార్టీలు నేటికి మోసం చేస్తూనే ఉన్నాయని, ప్రస్తుతం అన్ని రాజకీయ పార్టీలు బీసీల గురించి గళం విప్పు తున్నప్పటికీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42% స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల గురించి ఎందుకు చట్టం చేయలేకపోతున్నారని, ఆయన అన్నారు బీసీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ రాజకీయ పార్టీలు పబ్బం గడుపుకుంటున్నాయ ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు న్యాయం జరిగే దిశగా ఏ ప్రభుత్వం కూడా శాశ్వత పరిష్కారం తీసుకోవడం లేదని, బీసీలు అంటే రాజకీయ పార్టీలకు ఓట్లు వేసే ఓటు బ్యాంకు గానే పార్టీలు బీసీలను చూస్తా ఉన్నాయి జనాభాలో అత్యధికంగా ఉన్నటువంటి బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో జనాభాకు తగ్గట్టుగా ప్రభుత్వాలు ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదని అన్నారు. బీసీలపై కపట ప్రేమ చూపి బిసి లను మోసం చేస్తున్న రాజకీయ పార్టీలకు భిన్నంగా ఈనెల 25న బీసీల కోసం 50 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ .కృష్ణయ్య ఇందిరాపార్కు లో సత్యాగ్రహ దీక్ష కు పిలుపునివ్వడం జరిగింది ఈ దీక్షకు బీసీలందరం పార్టీలకు అతీతంగా హాజరై, బీసీ రిజర్వేషన్ల సాధనకు ప్రతి ఒక్కరు కలిసి పోరాటం సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి గంగాధర్, బోయిన ఉపేందర్, శ్రీకాంత్, నరేష్, సతీష్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త బాధ్యతల స్టార్'ను అలంకరించిన ఎస్పీ

## ఏ.ఎస్ఐ.గా రాజశ్రీ'కి పదోన్నతి

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** కష్టపడితే సాధ్యం కానిది ఏదీ లేదని మరోసారి నిరూపించారు కోరుట్ల పోలీస్ స్టేషన్కు చెందిన మహిళా హెడ్ కానిస్టేబుల్ రాజశ్రీ. సాధారణ కానిస్టేబుల్గా ప్రారంభమైన సేవా ప్రయాణం ఇప్పుడు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏ.ఎస్ఐ) పదోన్నతితో కొత్త మైలురాయిని చేరుకుంది. ఈ సందర్భంలో ఆమె జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవగా, ఆయన స్వయంగా ఏ.ఎస్ఐ స్టార్ చిహ్నం అలంకరించి ఆశీస్సులు అందించారు.



### పదోన్నతి అంటే కొత్త బాధ్యత

'హోదా పెరగడం అంటే గౌరవం మాత్రమే కాదు, బాధ్యతలు మరింత రెట్టింపు కావడం కూడా'ని అని ఎస్పీ అశోక్ కుమార్ గుర్తుచేశారు. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడమే నిజమైన పోలీసింగ్ అని, క్రమశిక్షణ, అంకితభావంతో సేవ చేయాలని రాజశ్రీకి సూచించారు.

### ప్రేరణగా నిలిచిన ప్రయాణం

రాజశ్రీ పదోన్నతి, పోలీస్ శాఖలోని ప్రతి సిబ్బందికి స్ఫూర్తినిచ్చే సంఘటన. పట్టుదల, క్రమశిక్షణ, కష్టపడి పనిచేస్తే ఎలా గౌరవం దక్కుతుందో ఆమె చూపించారు. ఒక స్త్రీగా కుటుంబ బాధ్యతలు, డ్యూటీ మధ్య సమతుల్యం సాధించి, సేవలో ప్రతిభ కనబరచిన తీరు సహచరులకు ఆదర్శంగా నిలుస్తోంది.

### స్త్రీ శక్తి స్ఫూర్తిదీపం

రాజశ్రీ పదోన్నతి, పోలీస్ శాఖలో స్త్రీల స్థానం ఎంత బలంగా ఉందో నిరూపిస్తోంది. ప్రజల భద్రత, శాంతి కాపాడటంలో తాను మరింత కృషి చేస్తానని, పదోన్నతి తనపై ఉంచిన నమ్మకానికి ప్రతిఫలం అందించేలా సేవ చేయాలని ఆమె సంకల్పం వ్యక్తం చేశారు. రాజశ్రీ గారి పదోన్నతి కేవలం ఆమె వ్యక్తిగత విజయమే కాదు పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది అందరికీ నూతన ఆత్మవిశ్వాసాన్ని నింపే ప్రేరణాత్మక ఘట్టం కూడాని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరగాలి

- 'డిజె'కు-నో.! సోషల్ మీడియాలో జాగ్రత్త.!!
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలు
- సోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేక నిఘా
- వాస్తవాలు తెలుసుకోకుండా ఫార్వర్డ్ చేస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరిక



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** ఆగష్టు 27న ప్రారంభమయ్యే 'వినాయక నవరాత్రి ఉత్సవాలు' ఎలాంటి ఇబ్బందులు లేకుండా, శాంతి భద్రతలతో విజయవంతంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో డీఎస్పీలు, సీఐలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భద్రతా చర్యలపై ఆయన విపులంగా సమీక్షించారు.

**గణేష్ మండపాలపై ప్రత్యేక దృష్టి :** గణేష్ విగ్రహాల ప్రతిష్టాపనకు ముందు నిర్వాహకులతో ఎస్ఐలు, ఇన్స్పెక్టర్లు ప్రత్యేకంగా సమావేశమై ఏర్పాట్లను సమీక్షించాలని ఎస్పీ సూచించారు. మండపాల దగ్గర పాయింట్ పుస్తకాన్ని తప్పనిసరిగా ఉంచాలని, శాంతిభద్రతల సమస్యలు తలెత్తే ప్రాంతాల్లో బందోబస్తు పెంచాలని, అవసరమైతే ప్రత్యేక పికెట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**డిజేలకు అనుమతి లేదు-విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యం :** శోభాయాత్రల్లో డిజేలకు అనుమతి లేని విషయాన్ని నిర్వాహకులకు స్పష్టంగా తెలియజేయాలని అధికారులు ఆదేశించారు. సీసీటీవీలను పర్యవేక్షిస్తూ విజిబుల్ పోలీసింగ్ పై దృష్టి పెట్టాలని ఎస్పీ అన్నారు. డయల్ 100కు వచ్చే కాల్స్ ను ప్రత్యేక శ్రద్ధతో పరిగణించాలని సూచించారు.

**నిమజ్జనోత్సవానికి ముందస్తు ప్రణాళిక :** శోభాయాత్రలో ఎలాంటి ఆటంకాలు లేకుండా పటిష్ట బందోబస్తు కల్పించాలని ఎస్పీ ఆదేశించారు. నిమజ్జనోత్సవం కోసం అవసరమైన స్విమ్మర్లు, క్రేన్లు, లైటింగ్, సీసీటీవీలు ముందుగానే సిద్ధం చేయాలని, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

**సోషల్ మీడియా పోస్టులపై కఠిన చర్యలు :** 'వాస్తవాలు తెలుసుకోకుండా విద్వేషపూరిత పోస్టులను ఫార్వర్డ్ చేస్తే కఠినంగా వ్యవహరిస్తాం. క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామ'ని ఎస్పీ హెచ్చరించారు.జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సోషల్ మీడియా విభాగం ప్రతి పోస్టును నిశితంగా పరిశీలిస్తోందని, ఇప్పటివరకు వాట్సాప్, ఫేస్బుక్ లో విద్వేష పోస్టులు పెట్టిన కొందరిపై కేసులు నమోదు చేసి బైండోవర్ చేశామని తెలిపారు.

**ప్రజలకు పోలీసుల సూచన :** 'సామాజిక మాధ్యమాల్లో వచ్చే పోస్టులను నిజ నిర్ధారణ లేకుండా ఫార్వర్డ్ చేయవద్దు. ఏవైనా అనుమానాలు ఉంటే పోలీసులను సంప్రదించండి. ప్రజా భద్రత, లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా శాంతియుత వాతావరణాన్ని కాపాడటం మా ప్రధాన లక్ష్యమ'ని ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో డీఎస్పీలు రఘుచందర్, రాములు, ఎస్బీ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, సీఐలు అనిల్ కుమార్, సుధాకర్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
శుక్రవారం 22 ఆగస్టు 2025 కరీంనగర్


# పాకిస్థాన్‌తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదు

## పాకిస్థాన్ జట్టు భారత్‌కు వచ్చేందుకు అనుమతి ఇవ్వలేం కీలక నిర్ణయం తీసుకున్న భారత ప్రభుత్వం

పాకిస్థాన్‌తో జరిగే ఎలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనకూడదని భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు ద్వైపాక్షిక పోటీలో భాగంగా పాకిస్థాన్ జట్టు భారత్‌కు వచ్చేందుకు అనుమతి ఇవ్వబోమని తేల్చి చెప్పింది. అయితే అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాకిస్థాన్‌తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఈ క్రమంలోనే త్వరలో జరగబోయే ఆసియా కప్‌లో భారత్‌ను ఆడకుండా అడ్డుకోబోమని కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు భారత్-పాకిస్థాన్ అంతర్జాతీయ మ్యాచ్‌లపై కొత్త విధానాన్ని ప్రటించింది. ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని వివరించింది. అయితే, ఒలింపిక్ ఛార్టర్ ప్రకారం అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాకిస్థాన్‌తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఇలాంటి టోర్నమెంట్‌లో భాగంగా పాకిస్థాన్‌లో పర్యటించేందుకు అనుమతి ఇస్తారా అని ప్రశ్నించగా, అప్పటి పరిస్థితుల ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో సంబంధాలు తెంచుకోవాలన్న డిమాండ్లు పెద్ద ఎత్తున వచ్చాయి. దీంతో ఇటీవలే జరిగిన వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో కూడా భారత్- పాకిస్థాన్ మ్యాచ్‌ను జరగలేదు. ఈ పరిస్థితుల్లో ఆసియా కప్‌లో ఏమి జరుగుతుందన్న దానిపై క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూశారు. అయితే, తాజాగా కేంద్రం అంగీకారం తెలపడంతో భారత్- పాక్ మ్యాచ్ జరగనుంది. ఈ టోర్నీలో గ్రూప్ దశలో భారత్-పాకిస్థాన్ రెండు సార్లు తలపడే అవకాశం ఉంది. సెప్టెంబర్ 14, 21 తేదీ (గ్రూప్, సూపర్ 4 దశ)ల్లో భారత్-పాక్ మ్యాచ్ ఆడనుంది. అంతేకాకుండా నాకౌట్ దశలోనూ మరోసారి ఇరుజట్లు పోటీపడే ఛాన్స్? కూడా ఉంది. ఫలితంగా ఇరు జట్లు మూడు సార్లు ఆడే అవకాశం ఉంది. ఈ మ్యాచ్‌లు అన్నింటికీ దుబాయ్ స్టేడియం వేదిక కానుంది.








## సంజూ కోసం రెండు ఫ్రాంచైజీల పోటీ

ఐపీఎల్ 2026 కోసం ఫ్రాంచైజీలు అప్పుడే సన్నాహాలు ప్రారంభించేశాయి. ఇంటర్నల్ ట్రేడింగ్‌లో భాగంగా ఆటగాళ్లను మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సంజూ శామ్సన్ కోసం ఇప్పుడు రెండు ఫ్రాంచైజీలు పోటీ పడుతున్నాయి. సంజూ శామ్సన్ కోసం కొత్తగా కోల్‌కతా నైట్‌రైడర్స్ బేరసారాలు మొదలెట్టింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఐపీఎల్ 2026 కోసం కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టుకు ఓ మంచి కెప్టెన్ అవసరం ఉంది. అందుకే ఈ జట్టు యాజమాన్యం ఇప్పుడు రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శామ్సన్‌పై కన్నేసింది. సంజూ శామ్సన్‌కు కెప్టెన్‌గా మంచి అనుభవం ఉండటమే కాకుండా అద్భుతమైన బ్యాటర్ కమ్ వికెట్ కీపర్. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఆర్ఆర్ జట్టు ఇతడిని 18 కోట్లకు రిటైన్ చేసుకుంది. మరిప్పుడు సంజూని వదులుకుంటుందా అంటే అవుననే సమాధానం వస్తోంది. ఎందుకంటే ఇప్పటికే రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం చెన్నై సూపర్ కింగ్స్‌కు ఓ ఆఫర్ చేసింది. సీఎస్కేకు చెందిన ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, శివమ్ దూబేను ఇస్తే సంజూని ఇస్తామని చెప్పింది. అయితే రవీంద్ర జడేజాను వదులుకునేందుకు ఇష్టం లేని సీఎస్కే ఈ ఆఫర్ నిరాకరించింది. దాంతో ఇప్పుడు సంజూ కోసం కోల్‌కతా నైట్‌రైడర్స్ బేరాలు మొదలెట్టింది.కోల్‌కతా నైట్‌రైడర్స్ యాజమాన్యం తమ ఆటగాళ్లు రమణదీప్ సింగ్, రఘువంశీని ఇచ్చేసి సంజూ శామ్సన్‌ని తీసుకోవాలనుకుంటోంది. అదనంగా 11 కోట్లు కూడా ఇస్తుంది. ఎందుకంటే కేకేఆర్ ఇవ్వాలనుకున్న ఆటగాళ్ల విలువ 7 కోట్లు కాగా సంజూ శామ్సన్ ట్రేడ్ విలువ 18 కోట్లు. కేకేఆర్ చేసిన ప్రతిపాదన ఆర్ఆర్ జట్టుకు బాగానే గిట్టుబాటవుతుంది. ఎందుకంటే రమణదీప్ వంటి మంచి ఫినిషర్ రావడమే కాదు 11 కోట్లు కలిసొస్తాయి.అందుకే కేకేఆర్ చేసిన ఆఫర్ రాజస్తాన్ రాయల్స్ ఒప్పుకునే అవకాశం కన్పిస్తోంది. సంజూ శామ్సన్ కూడా రాజస్థాన్ రాయల్స్ జట్టు నుంచి తనను రిలీజ్ చేయాలంటూ స్వయంగా కోరుకున్నాడు. అందుకే సంజూ కోసం వివిధ ఫ్రాంచైజీలు ప్రయత్నాలు ప్రారంభించాయి. ఐపీఎల్ 2024 టైటిల్ గెలిచిన తరువాత కెప్టెన్‌ను తప్పించి ఘోరమైన తప్పు చేసినట్టుగా విమర్శలు ఎదుర్కొంటున్న కేకేఆర్ జట్టుకు అర్జెంటుగా మంచి అనుభవం కలిగిన కెప్టెన్ కమ్ బ్యాటర్ అవసరం. సంజూ శామ్సన్‌లో ఈ లక్షణాలు ఉండటమే కాకుండా మంచి కీపర్ కూడా కావడంతో కేకేఆర్‌కు మరింత లబ్ది చేకూరనుంది. అందుకే సంజూ కోసం కేకేఆర్ గట్టిగా ప్రయత్నించవచ్చు.

### ఉత్తమ ఓపెనర్‌గా ఇద్దరిలో ఎవరు?

సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానున్న ఆసియా కప్ కోసం భారత జట్టును మంగళవారం ప్రకటించారు. గిల్ చాలా కాలం తర్వాత టీ20 జట్టులోకి తిరిగి వచ్చాడు. తిరిగి రావడంతో పాటు గిల్ ను జట్టుకు వైస్ కెప్టెన్ గా కూడా నియమించారు. అదే సమయంలో, భారత జట్టు తరఫున చాలా కాలంగా ఓపెనింగ్ చేస్తున్న సంజు శాంసన్ పేరు కూడా జట్టులో ఉంది. గిల్ తిరిగి వచ్చిన తర్వాత, శాంసన్‌ను ఓపెనింగ్ స్థానం తప్పించి వేరే డౌన్‌లో పంపిస్తారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈ సమయంలో గణాంకాల ప్రకారం చూస్తే, టీ20 ఇంటర్నేషనల్ లో ఎవరు ఉత్తమ ఓపెనర్ గా నిలిచారో గత గణంకాలను ఓసారి చూద్దాం.గిల్ ఇప్పటివరకు భారత్ తరఫున 21 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో గిల్ 30.42 సగటుతో 578 పరుగులు చేశాడు. గిల్ స్ట్రైక్ రేట్ టీ20లో 139.28గా ఉంది. గిల్ ఇప్పటివరకు 3 అర్ధ సెంచరీలు, ఒక సెంచరీ సాధించాడు. గిల్ అత్యధిక స్కోరు 126 పరుగులు.గత కొంతకాలంగా సామ్సన్ టీ20 జట్టులో భారత్ తరఫున ఓపెనింగ్ చేస్తున్నాడు. శాంసన్ ఇప్పటివరకు భారత్ తరఫున 17 టీ20 మ్యాచ్‌ల్లో ఓపెనింగ్ చేశాడు. ఈ సమయంలో శాంసన్ 32.63 సగటుతో 522 పరుగులు చేశాడు. శాంసన్ 178.77 స్ట్రైక్ రేట్ ను కలిగి ఉన్నాడు. అదే సమయంలో శాంసన్ మూడు సెంచరీలు, ఒక అర్ధ సెంచరీ సాధించాడు.చీఫ్ సెలెక్టర్ అజిత్ అగర్కర్ మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంసన్ ఓపెనింగ్ స్థానాన్ని కోల్పోవచ్చని ఊహాగానాలకు తెరలేపారు. అగర్కర్ మాట్లాడుతూ, "గిల్, జైస్వాల్ అందుబాటులో లేనందున శాంసన్ ఓపెనింగ్ చేశాడు. అభిషేక్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేయడానికి గిల్, శాంసన్ ఇద్దరూ మంచి ఆప్షన్‌లు. దుబాయ్ చేరుకున్న తర్వాత కెప్టెన్, కోచ్ నిర్ణయం తీసుకుంటారు." అని అన్నారు. సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానుంది. భారత జట్టు తన తొలి మ్యాచ్ ను సెప్టెంబర్ 10న ఆడనుంది. అక్కడ యూఏఈతో తలపడనుంది.

2025 ఆసియా కప్ కోసం భారత జట్టు- సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభమన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, సంజు సామ్సన్ (వికెట్ కీపర్), హర్షిత్ రాణా, రింకు సింగ్.

## సెలెక్టర్ల కమిటీ నుంచి శరత్‌కు ఉద్వాసన ?

### అజిత్ అగార్కర్ కాంట్రాక్ట్‌మార్చిన బీసీసీఐ



టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పొడిగించింది. సెలెక్టర్ల కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించేందుకు ఆయనతో కుదుర్చుకున్న కాంట్రాక్టు వ్యవధిని 2026 జూన్ వరకు పొడిగించింది. దీనిపై కొన్ని నెలల ముందే బీసీసీఐ నిర్ణయాన్ని తీసుకున్నప్పటికీ, తాజాగా గురువారం రోజు ఈ విషయం బయటికి వచ్చింది. ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొనేలా భారత క్రికెట్ జట్టును కూర్చడంలో అజిత్ అగార్కర్ చూపుతున్న నేర్పు, సమయ స్ఫూర్తి బీసీసీఐ పెద్దలను ఆకట్టుకుంటోంది. అందుకే ఆయన పదవీ కాలాన్ని పెంచినట్లు తెలిసింది. రాబోయే ఆసియా కప్ కోసం భారత జట్టును ప్రకటించిన రెండు రోజులకే ఈ అప్‌డేట్ బయటికి రావడం గమనార్హం.టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పొడిగించింది.సెలెక్టర్ల కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించేందుకు ఆయనతో కుదుర్చుకున్న కాంట్రాక్టు వ్యవధిని 2026 జూన్ వరకు పొడిగించింది. దీనిపై కొన్ని నెలల ముందే బీసీసీఐ నిర్ణయాన్ని తీసుకున్నప్పటికీ, తాజాగా గురువారం రోజు ఈ విషయం బయటికి వచ్చింది. ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొనేలా భారత క్రికెట్ జట్టును కూర్చడంలో అజిత్ అగార్కర్ చూపుతున్న నేర్పు, సమయ స్ఫూర్తి బీసీసీఐ పెద్దలను ఆకట్టుకుంటోంది. అందుకే ఆయన పదవీ కాలాన్ని పెంచినట్లు తెలిసింది. రాబోయే ఆసియా కప్ కోసం భారత జట్టును ప్రకటించిన రెండు రోజులకే ఈ అప్‌డేట్ బయటికి రావడం గమనార్హం.సీనియర్ మహిళలు, జూనియర్ పురుషుల భారత టీమ్‌లకు సంబంధించిన సెలెక్షన్ కమిటీల్లోనూ బీసీసీఐ కొత్త సభ్యులను నియమించనుంది. ఇందుకోసం దరఖాస్తులను ఆహ్వానించనుంది. భారత సీనియర్ మహిళల క్రికెట్ టీమ్ సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ నీతూ డేవిడ్‌తో పాటు సభ్యులు ఆరతి వైద్య, మిథు ముఖర్జీల ఐదేళ్ల పదవీకాలం త్వరలో ముగియనుంది. భారత జూనియర్ పురుషుల టీమ్ సెలెక్షన్ కమిటీలో ప్రస్తుతం తిలక్ నాయుడు, రాణాదేవ్ బోస్, హర్విందర్ సింగ్ సోధి, పాథిక్ పటేల్, క్రిషేన్ మోహన్ ఉన్నారు. ఈ కమిటీలోనూ బీసీసీఐ మార్పులు చేసే అవకాశాలు ఉన్నాయి.2023 జూన్‌లో టీమ్ ?ఇండియా చీఫ్ సెలెక్టర్‌గా మాజీ పేసర్ అజిత్ అగార్కర్ బాధ్యతలను చేపట్టారు. నాటి నుంచి భారత జట్టు విజయాల్లో, సమయోచితంగా టీమ్‌ను కూర్చడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. 2024లో టీ20 వరల్డ్ కప్‌ను, 2025 సంవత్సరం ఆరంభంలో ఛాంపియన్స్ ట్రోఫీని టీమ్?ఇండియా గెల్చుకుంది. అంతకు ముందు 2023లో భారత్ వేదికగా జరిగిన వన్డే వరల్డ్ కప్‌లోనూ టీమ్?ఇండియాను ఫైనల్‌కు చేర్చడంలోనూ చీఫ్ సెలెక్టర్ అగార్కర్‌దే ముఖ్య భూమిక. టీమ్?ఇండియ టెస్ట్ జట్టు కెప్టెన్సీని శుభ్‌మన్ గిల్‌కు, భారత టీ20 టీమ్ కెప్టెన్సీని సూర్యకుమార్ యాదవ్‌కు ఇవ్వాలనే నిర్ణయాన్ని బీసీసీఐ తీసుకోవడంలోనూ ప్రధాన పాత్ర అగార్కర్‌దే. విరాట్ కొహ్లీ, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్‌ల రిటైర్‌మెంట్ ప్రభావం పడకుండా టీమ్?ఇండియాను అగార్కర్ చాలా నేర్పుతో కూర్చారు. దీన్ని బీసీసీఐ గుర్తించింది. ప్రస్తుతం కొహ్లీ, రోహిత్‌లు కేవలం వన్డేల్లో ఆడుతుండగా, అశ్విన్ అన్ని ఫార్మాట్లకు గుడ్‌బై చెప్పాడు.

## ముంబై కెప్టెన్సీకి రహానే గుడ్ బై..

ఒకవైపు భారత క్రికెట్ జట్టులో కొత్త మార్పులు జరుగుతున్నాయి, ఇప్పుడు దేశవాళీ క్రికెట్‌లోనూ అదే జరుగుతోంది. అజింక్య రహానే ముంబై కెప్టెన్సీని వదిలేశాడు. అయితే అతను ముంబై జట్టు కోసం ఆడటం కొనసాగిస్తానని కూడా స్పష్టం చేశాడు. అతనితోపాటు, చెతేశ్వర్ పుజారా కూడా రాబోయే దేశవాళీ సీజన్‌లో అందుబాటులో ఉంటాడు. ఇప్పుడు ఒక యువ ఆటగాడికి జట్టును అప్పగించాల్సిన సమయం ఆసన్నమైందని రహానే భావిస్తున్నాడు. ముంబైకి కెప్టెన్‌గా వ్యవహరించడం గౌరవంగా భావిస్తున్నానని చెప్పాడు. కొత్త రంజీ సీజన్ అక్టోబర్ 15 నుంచి ప్రారంభం కానుంది. అంతకుముందు అజింక్య రహానే ముంబై కెప్టెన్సీని వదిలేస్తూ,"ముంబై జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడం. దానితో ఛాంపియన్‌షిప్ గెలవడం గౌరవంగా భావిస్తున్నాను. కొత్త సీజన్ సమీపిస్తున్నందున, ఇప్పుడు కొత్త కెప్టెన్‌ను సిద్ధం చేయాల్సిన సమయం ఆసన్నమైందని నేను భావిస్తున్నాను. అందుకే కెప్టెన్‌గా కొనసాగకూడదని నిర్ణయించుకున్నాను." అని అన్నాడు. అంతేకాకుండా, తాను ఆటగాడిగా ముంబై తరపున ఆడటం కొనసాగిస్తానని, వచ్చే సీజన్‌లో ఆడటానికి ఆసక్తిగా ఉన్నానని అజింక్య రహానే చెప్పాడు. అజింక్య రహానే 70 మ్యాచ్‌లలో ముంబైకి కెప్టెన్‌గా వ్యవహరించాడు, మరోవైపు, అతను తన 18 సంవత్సరాల దేశవాళీ కెరీర్‌లో ముంబై తరపున 186 కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడాడు.క్రికెట్‌బజ్ ప్రకారం, సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అధికారి ఒకరు మాట్లాడుతూ,"పుజారా రాబోయే రంజీ సీజన్‌లో ఆడటానికి ఆసక్తి చూపించాడు. ఇది మాకు మంచి వార్త, ఎందుకంటే అతని అనుభవం జట్టుకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పుజారా భారతదేశం తరపున 103 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడని, జూన్ 2023 తర్వాత అతనికి టీమ్ ఇండియాలో చోటు దక్కలేదు. ఇటీవల, చెతేశ్వర్ పుజారాను సెలెక్టర్లు దిలీప్ ట్రోఫీ కోసం వెస్ట్ జోన్ జట్టులో ఎంపిక చేయలేదు. దీనికి కారణం చెబుతూ, సెలెక్టర్లు యువ జట్టును తయారు చేయాలనుకుంటున్నామని చెప్పారు. రంజీ సీజన్ అక్టోబర్ 15 నుంచి ప్రారంభమవుతుంది, ఇక్కడ మొదటి మ్యాచ్‌లో సౌరాష్ట్ర కర్ణాటకతో తలపడుతుంది.



## ఒలింపిక్స్ కోసం బిడ్ వేయండి

### భారత్‌కు ఆస్ట్రేలియా మద్దతు

2036 ఒలింపిక్స్ ఆతిథ్యం కోసం భారత్ బిడ్ వేయడానికి సిద్ధమవుతుండగా, ఆ దిశగా ఆస్ట్రేలియా తమ మద్దతును ప్రకటించింది. అహ్మదాబాద్‌ను కేంద్రంగా చేసుకుని భారత్ ఈ మహా క్రీడా సమరాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోందని సమాచారం. ఈ క్రమంలో భారత్‌కు కావాల్సిన సహకారం అందించేందుకు తాము ముందుంటామని ఆస్ట్రేలియా హై కమిషనర్ ఫిలిప్ గ్రీన్ వెల్లడించారు. భారీ క్రీడా సమరాల నిర్వహణలో మాకు విస్తృత అనుభవం ఉంది. భారత్‌తో భాగస్వామ్యం కలగాలని కోరుకుంటున్నాం. ఆస్ట్రేలియా ఇప్పటికే 2032 ఒలింపిక్స్ కోసం సిద్ధమవుతోంది. భారత్ కూడా కామన్వెల్త్, ఆసియా గేమ్స్, ఒలింపిక్స్ నిర్వహణపై అడుగులు వేస్తుండటం సంతోషకరం. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియాన్ని ఆస్ట్రేలియా సంస్థ డిజైన్ చేసింది. కాబట్టి భారత్‌కు ఈ మహా ఈవెంట్‌ను నిర్వహించడంలో పెద్ద అడ్డంకులు ఉండవు" అని ఆయన అన్నారు.ఆస్ట్రేలియా ఇప్పటికే రెండుసార్లు ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చింది. 1956లో మెల్‌బోర్న్‌లో, 2000లో సిడ్నీలో పోటీలు జరిగాయి. ఇక 2032 బ్రిస్బేన్ ఒలింపిక్స్ కోసం ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. అంతేకాకుండా 1982, 2006, 2018లో కామన్వెల్త్ గేమ్స్ విజయవంతంగా నిర్వహించింది. ఈ అనుభవంతో భారత్‌కు కావాల్సిన సాయం అందిస్తామని ఆస్ట్రేలియా స్పష్టం చేసింది. భారత్ బిడ్‌కు ఆస్ట్రేలియా ఇచ్చిన ఈ మద్దతు, ఇరుదేశాల సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు.ఒలింపిక్ తర్వాత అత్యంత ఆదరణ ఉన్న, ఎక్కువ దేశాలు బరిలో నిలిచే కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సిద్ధమవుతోంది. 2030 క్రీడలను గుజరాత్‌లో నిర్వహించేందుకు బిడ్ దాఖలు ఇప్పటికే వార్తలు వచ్చాయి. 2030 కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడానికి భారత ఒలింపిక్ సంఘం బిడ్‌కు ఆమోదం తెలిపింది. ఆగస్టు 31 గడువుకు ముందే ప్రతిపాదనలను సమర్పించాలని ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో నిర్ణయించింది. కామన్వెల్త్ క్రీడలకు 2010లో తొలిసారి భారత్ ఆతిథ్యం ఇచ్చింది. మరోసారి నిర్వహించాలనే ఆలోచనలో ఉన్న కేంద్ర ప్రభుత్వం, 2030లో జరిగే పోటీల కోసం ముమ్మర కసరత్తు చేస్తోంది. 2036 ఒలింపిక్ క్రీడల నిర్వహణకు ఆసక్తి కనబరుస్తున్న కేంద్రం, వాటిని కూడా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోనే నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించింది. అంతకుముందే కామన్‌వెల్త్ క్రీడల సమర్ధ నిర్వహణ ద్వారా దేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పాలని యత్నిస్తోందని నిపుణులు అంటున్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..








# దర్శకత్వంలోకి నేహాశర్మ

చిరుత సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది నేహా శర్మ. ఈ సినిమా తర్వాత నేహా శర్మ పలు తెలుగు, హిందీ సినిమాల్లో నటించినా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయాయి. అయితే నేహా శర్మ సినిమాలతో బ్రేక్ అందుకోలేకపోయినా ఏ మాత్రం నిరాశ చెందకుండా సోషల్ మీడియా ద్వారా అభిమానులతో టచ్‌లో ఉంటూ అందరిలో జోష్ నింపుతోంది. కాగా ఈ భామకు సంబంధించిన ఆసక్తికర వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ బ్యూటీ– ఇక డైరెక్టర్‌గా తన లక్‌ను పరీక్షించుకు నేందుకు రెడీ అవుతుంది. బాలీవుడ్ స్టార్ యాక్టర్ అజయ్ దేవ్‌గన్ నిర్మించనున్న పీరియాడిక్ క్రియేచర్ డ్రామాకు నేహాశర్మ దర్శకత్వం వహించనుందన్న వార్త ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా మారింది. ఓ లీడింగ్ ఓటీటీ ప్లాట్‌ఫాం భాగస్వామ్యంతో 1945 బ్యాక్ డ్రాప్‌లో సాగే కథ నేపథ్యంలో రాబోయే సినిమాను నేహాశర్మ డైరెక్ట్ చేయనుందంటూ బీటౌన్‌లో కథనాలు రౌండప్ చేస్తున్నాయి.మరి అజయ్ దేవ్‌గన్ టీం ఎలాంటి కథను రెడీ చేసిందనేది ప్రస్తుతానికి సస్పెన్స్‌లో ఉండగా.. గ్లామర్ డాల్ నేహా శర్మ దర్శకత్వం వహిస్తుందన్న వార్తలతో సినిమాపై క్యూరియాసిటీ– అమాంతం పెరిగిపోతుంది. సిద్ధాంత్ చతుర్వేది, మోహిత్ రైనా లీడ్ రోల్స్‌లో నటించనున్న ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది అక్టోబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ షురూ కానున్నట్టు– సమాచారం. మేకర్స్ ఈ చిత్రాన్ని 2026లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారట. ఇక హీరోయిన్‌గా సరైన బ్రేక్ అందుకోలేకపోయిన నేహాశర్మ దర్శకురాలిగా మంచి సక్సెస్ అందుకోవాలని అందరూ విష్ చేస్తున్నారు.






# హోటల్‌కు రమ్మంటున్నాడు..

## మళయాల నటి రిని ఆన్ జార్జ్ సంచలన ఆరోపణలు



మలయాళం ఫిల్మ్ ఇండస్ట్రీలో మహిళలపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఇటీవలే తీవ్ర కలకలం రేపుతున్న విషయం తెలిసిందే. హేమ కమిటీ నివేదిక తర్వాత పలువురు తారలు తమకు ఎదురైన అనుభవాలను ఒక్కొక్కటికగా బయట పెడుతున్నారు. తాజాగా మరో నటి, మాజీ జర్నలిస్ట్ రిని ఆన్ జార్జ్ ఓ యువ రాజకీయ నాయకుడిపై చేసిన ఆరోపణలు తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఓ యువ రాజకీయ నాయకుడు తన పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడంటూ రిని ఆన్ జార్జ్ ఆరోపించింది. ఫైవ్‌స్టార్ హోటల్‌లో రూమ్ బుక్ చేశాను రమ్మంటూ అభ్యంతరకరమైన సందేశాలు పంపిస్తూ వేధిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఓ ఇంటర్వ్యూలో ఈ ఆరోపణలు చేసింది. అయితే, ఆ యువ నాయకుడు ఎవరన్నది మాత్రం చెప్పలేదు. పేరు, పార్టీ వంటి వివరాలు చెప్పేందుకు ఆమె నిరాకరించింది. అయితే, నటి ఆరోపణలతో కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని కేరళలోని బీజేపీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఆ యువ రాజకీయ నాయకుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే రాహుల్ మంకూటిల్‌గా తెలిపింది. నటి ఆరోపణలతో పాలక్కాడ్ జిల్లాలోని ఎమ్మెల్యే కార్యాలయం వెలుపల నిరసనకు దిగింది. ఈ ఆరోపణలతో రాహుల్ కేరళ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామాపై ఎలాంటి ఒత్తిడీ లేదని, వ్యక్తిగత బాధ్యతగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.




# విశ్వంభర వాయిదాతో అనిల్‌లో ఆనందం

మెగాస్టార్ చిరంజీవి హీరోగా వశిష్ట డైరెక్షన్ లో వస్తున్న విశ్వంభర సినిమా రిలీజ్ డేట్ వాయిదా పడడంతో అనిల్ రావిపూడికి కలసి వచ్చిందన అంటున్నారు. 2026 సమ్మర్ లో దీన్ని రిలీజ్ చేస్తున్నామన్నారు. వీఎఫ్ ఎక్స్ భారీగా ఉందని.. అందుకే డిలే అవుతుందన్నారు. అనిల్ రావిపూడితో తీస్తున్న మెగా 157 మూవీ తర్వాతనే ఇది రాబోతోంది. మొన్నటి వరకు దానికంటే ముందే వస్తుందనే ప్రచారం ఉండేది. ఇప్పుడు రాకపోవడంతో అనిల్ రావిపూడికి పండగే. ఎందుకంటే తన సినిమా ముందే విడుదలవుతుందని భావిస్తున్నారు. ఆయన సినిమా వచ్చే సంక్రాంతికి ప్లాన్ చేస్తున్నారు. ఎందుకంటే తన సినిమా కంటే ముందు విశ్వంభర వచ్చి పెద్ద హిట్ అయి ఉంటే ఆ ప్రెషర్ అంతా అనిల్ మీద ఉండేది. విశ్వంభర కంటే అనిల్ సినిమా పెద్ద హిట్ కావాలనే ఒత్తిడి ఉండేది. కచ్చితంగా మెగా 157తో పెద్ద హిట్ ఇవ్వాలని మెగా ఫ్యాన్స్ నుంచి ఒత్తిడి వచ్చేది. ఎలా చూసినా అనిల్ కు ఇబ్బందే. ఇప్పుడు విశ్వంభర తన సినిమా తర్వాత వస్తోంది కాబట్టి ఎలాంటి టెన్షన్ లేకుండా తన సినిమాను రిలీజ్ చేసుకోవచ్చు. అనిల్ సినిమా ఏ మాత్రం హిట్ అయినా అది విశ్వంభరకు కలిసొస్తుంది. విశ్వంభర మార్కెట్ ఇంకా పెరుగుతుంది. కాబట్టి అనిల్ కు ప్రశంసలే తప్ప విమర్శలు రావన్నమాట.

# శ్రీవారిని దర్శించుకున్న నాగచైతన్య దంపతులు

తిరుమల శ్రీవారిని సినీ ప్రముఖులు దర్శించుకున్నారు. గురువారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో అక్కినేని నాగచైతన్య, శోభిత దంపతులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు– చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో నాగచైతన్య దంపతులకు పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. సినీ దర్శకుడు తివిక్రమ్ శ్రీవారిని దర్శించుకున్నారు.





# చీరలో సెగలు పుట్టిస్తున్న క్రేజీ బ్యూటీ

## హాట్‌హాట్‌గా ప్రియాంక జవాల్కర్

టాలీవుడ్‌లో తెలుగమ్మాయిలు చాలా తక్కువమంది ఉన్నారన్నది అందరికీ తెలిసిన విషయమే. అందులో ఒకరు ప్రియాంక జవాల్కర్. ప్రియాంక జవాల్కర్ గురించి తెలుగు ప్రత్యేక పరిచయం అవసరం లేదు.. మైండ్ బ్లోయింగ్ లుక్స్ తో కుర్రోళ్లను మెస్మరైజ్ చేస్తుంది ఈ ముద్దుగుమ్మ. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన 'టాక్సీవాలా'తో హీరోయిన్‌గా పరిచమైంది. 'టాక్సీవాలా'లో క్యూట్‌గా తన నటనతో ఆకట్టుకోవడంతో ప్రియాంకకు తెలుగులో మరిన్ని అవకాశాలు వస్తాయని ప్రేక్షకులు అనుకున్నారు. సినిమాలు సూపర్ హిట్ అయినా ఆఫర్లు మాత్రం లేవు. చాలాకాలం తర్వాత మ్యాడ్ స్క్వేర్‌తో యూత్‌ని ఆకట్టుకుంది. అలాగే ఈ బ్యూటీ పనిలోపనిగా కోలీవుడ్ వైపు దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. ఈ ముద్దుగుమ్మ అందాలు చూసి ఒక రేంజ్ లో అవకాశాలు వస్తాయి అనుకున్నారు. కానీ, అలా జరగడం లేదు. సినిమా ఆఫర్లు లేకపోయినప్పటికీ సోషల్ మీడియాలో ఎప్పుడు యాక్టీవ్ గా ఉంటూ తనకు సంబంధించిన లేటెస్ట్ ఫొటోలు షేర్ చేస్తూ అభిమానులకు దగ్గరగా ఉంటుంది ప్రియాంక.



Printed, Published and Owned by **Adula Thirupathi,** and Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, and Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi. RNI NO : TELTEL/2023/87657** Email: prajanaava@gmail.com. Phone No: **99484 33277.**

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# యూరియా కోసం వచ్చి సోమ్మసిల్లిన రైతు

- ఇలాంటి ఘోరాలు ఇంకెన్ని చూడాల్లో
- ప్రజా పాలనలో అధికారులను కాళ్లు మొక్కే పరిస్థితి వచ్చింది
- ప్రజా పాలన లో పట్టించుకునే నాధుడే లేడు



**నేటి సాక్షి మహబూబాబా ద్ నర్సింహులపేట భూక్యా రవి నాయక్ ఆగస్టు 21 :** యూరియా కోసం వచ్చి సోమసిల్లిన రైతుబిడ్డ క్యూ లైన్లో ఉండగా కిందపడి తల పగిలిన ఘటన మహబూబాబా ద్ జిల్లాలో మరిపెడ మండల కేంద్రంలో గురువారం జరిగిన ఘటన కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలో బుర్కితండా గ్రామపంచాయతీలో మల్లమ్మ కుంట తండాకు చెందిన అజ్మీరా లక్క, విజయ దంపతులకు రెండెకరాల భూమి ఉండగా సాగు చేసుకుంటూ జీవిస్తున్నారు కాగా పొలం నాటేసిన 20 రోజులైనా దొరకడం లేదు అని మూడు రోజులగా ఈ నేపథ్యంలో గురువారం ఇస్తున్నారని తెలిసి భార్య భర్తలు వచ్చి లైన్లో నిలబడ్డారు. అయితే లక్కకు గతంలో పక్షపాతం ఉండగా అదే బాధలో ఒరియా కోసం రాగా లైన్లో నిలబడి ఒకసారిగా సొమ్మసిల్లిన మెట్ల పైనుంచి కింద పడగా తల పలిగింది వెంటనే అక్కడ ఉన్న సిబ్బంది పోలీస్ వాహన డైవర్ సందీప్ లక్కకు పైకి లేపి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేయగా లక్క పరిస్థితి నిలకడగా ఉన్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంకా మా బాధను తీర్చేది ఎవరు అని కుటుంబ సభ్యులు వాపోతున్నారు

# క్వారీ విస్తరణకు అనుమతులకు ఇవ్వొద్దు



- మిడ్ వేస్ట్ గ్రానైట్ క్వారీతో ఆగమవుతున్న రైతు బతుకు
- గ్రానైట్ క్వారీ అనుమతులు రద్దు చేయాలంటున్న రైతులు
- తూతూ మంత్రంగానే ప్రజాభిప్రాయ సేకరణ
- నల్లబండగూడెం, మంగలి తండా గ్రామస్తులు ఆరోపణ

**నేటి సాక్షి కోదాడ ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామ పరిధిలోని మిడ్ వేస్ట్ గ్రానైట్ క్వారీ విస్తరణకు ప్రభుత్వం అనుమతులకు ఇవ్వద్దని నల్లబండగూడెం మంగలి తండా గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ గ్రానైట్ నిర్వాహకలు మాప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారనీ వారు ఆరోపించారు. క్వారీ పేలుళ్ల ధాటికి వారి ప్రాణాలతోపాటు ఆస్తులు పోయే ప్రమాదముంది.క్వారీలలో రాళ్లను పేల్చడం వల్ల కలిగే శబ్దాలు చుట్టుపక్కల ప్రజలకు చాలా ఇబ్బంది కలిగిస్తున్నాయని, ముఖ్యంగా రాత్రివేళల్లో నిద్రకు ఆటంకం కలిగిస్తున్నాయి.క్వారీలలో జరిగే కార్యకలాపాల వల్ల వెలువడే ధూళి చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించి, ప్రజల ఆరోగ్యంపై, పంటలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.భూమి కంపించడం వల్ల ఇళ్లు దెబ్బతింటాయి, బీటలు వారుతాయి. అనీ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.క్వారీలలో ఉపయోగించే రసాయనాలు నీటిలో కలిసి, నీటిని కలుషితం చేస్తాయి, తద్వారా తాగునీటికి ఇబ్బంది ఏర్పడుతుంది అని వాపోతున్నారు హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారికి అనుకుని క్వారీ ఉండడంతో..క్వారీలకు సంబంధించిన వాహనాల రాకపోకల వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుంది అన్నారు.. ధూళి, కాలుష్యం కారణంగా ప్రజలు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, చర్మ సంబంధిత వ్యాధులుతో బాధపడుతున్నారు. క్వారీలలో నీటిని ఎక్కువగా ఉపయోగించడం వల్ల, భూగర్భ జలాలు అడుగంటిపోతాయి అని పేర్కొన్నారు....

### తూ తూ మంత్రంగా ప్రజాభిప్రాయ సేకరణ...

మంగళవారం క్వారీలో ఏర్పాటు చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో నడిచింది. ప్రజాభిప్రాయ సేకరణ ఉందని చుట్టుపక్కల గ్రామాలలోని నల్లబండగూడెం మంగలి తండా గ్రామస్తులకు నేరుగా సమాచారం ఇవ్వకుండా కేవలం వారికి అనుకూలమైన వ్యక్తులకు మాత్రమే సమాచారం ఇచ్చి క్వారికి అనుకూలంగా విస్తరణ కోసం చెప్పించుకున్నారని ఆరోపిస్తున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ అంటే గ్రామాలలో చాటింపు వేయించి ప్రజలకు నేరుగా సమాచారం ఇవ్వాలి కానీ కొంతమంది సెలెక్ట్ చేసిన నాయకులకు మాత్రమే సమాచారం ఇవ్వడం ఏమిటనీ వారు ప్రశ్నించారు.... మంగళవారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంను జిల్లా కలెక్టర్ పరిగణంలోకి తీసుకోకుండా నేరుగా కలెక్టర్ క్వారీ వద్దకు వచ్చి గ్రామస్తుల తోటి తిరిగి మరలా ప్రజాభిప్రాయ కార్యక్రమం చేపట్టాలని వారు కోరుకుంటున్నారు...

# మరికల్ పీ హెచ్ సీ ని తనిఖీ చేసిన పేట కలెక్టర్

**నేటి సాక్షి, నారాయణపేట,ఆగస్టు 21 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు. ఆస్పత్రి లో ఉన్న మందుల గదికి వెళ్లి నిల్వ ఉన్న వివిధ రకాల మందులను ఆమె పరిశీలించారు. ఎన్ని నెలలకు మందుల సరఫరా జరుగుతుందని మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి పరిధిలో ఉన్న 7 సబ్ సెంటర్ల కు మందులను పంపిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. మందుల జాబితాను చూశారు. పక్కనే ఉన్న టీకాల గదిలోకి వెళ్ళి ఫ్రిజ్ లో నిల్వ ఉంచిన పలు వ్యాక్సిన్లను పరిశీలించారు. గది ముందు వేసిన కాలం చెల్లిన మందులను చూసి వాటిని ఎక్కడ పడితే అక్కడ పెడితే ఎలాగని ప్రశ్నించారు. వాటిని ఒక డబ్బాలో ప్యాక్ చేసి బయో వెస్టేజ్ వెహికిల్ లో వేసి పంపించాలని సూచించారు. అనంతరం ఆమె ఆస్పత్రిలోని ల్యాబోరేటరీ, ఇంజెక్షన్/ డ్రెస్సింగ్ రూమ్, ప్రసూతి గది, ఇన్ పేషెంట్ గదులను పరిశీలించారు. ఆస్పత్రిలో నెలకు ఎన్ని ప్రసవాలు జరుగుతాయని, గత నెలలో ఎన్ని జరిగాయని అడిగి తెలుసుకున్నారు. ఇన్ వార్డులో చికిత్స పొందుతున్న ఓ గర్భిణి కి సంబంధించిన ఆరోగ్య వివరాల కార్డును పరిశీలించారు. అనంతరం ఆస్పత్రి బయట నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని, రోగుల బంధువుల నిరీక్షణ గది చుట్టూ, అలాగే ఆస్పత్రి ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగింప చేసి పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఎంపీవో పావని కి సూచించారు.





### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన

మద్వార్ మార్గంలోని శాంతి నగర్ కాలనీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. అక్కడున్న రెండు ఇండ్లల్లో ఒక ఇల్లు ఇంకా బేస్ మెంట్ కూడా పూర్తి కాకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. మరికల్ మండల కేంద్రానికి మంజూరైన 65 ఇండ్లల్లో కేవలం 11 ఇండ్ల నిర్మాణాలు బేస్ మెంట్ దశలోనే అది కూడా అసంపూర్తిగా ఉన్నాయని, ఇలాగైతే కుదరదని, ఇంకా బేస్ మెంట్ మార్కింగ్ కానీ వాటిని రద్దు చేయాలని ఆమె ఆదేశించారు. ఇసుక సమస్య, వర్షాల వల్ల ఇండ్ల నిర్మాణాలు ఆలస్యం అవుతున్నాయని అధికారులు తెలపగా వర్షాలు వారం రోజుల నుంచి కురుస్తున్నాయనీ, అంతకు ముందు ఏం చేశారని ప్రశ్నించారు. ఇసుక సమస్య ఉంటే అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించుకోవాలని, ఇప్పుడు ఇసుక సమస్య ఉందని చెప్తే ఎలాగని తహసిల్దార్ రామ్ కోటిని ప్రశ్నించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని రూ.5 లక్షలతో అమలు చేస్తోందని కానీ మీరు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలాగని అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోనే మరికల్ మండలంలో మంజూరైన 251ఇండ్ల నిర్మాణాలలో చివరి స్థానంలో ఉందని వెంటనే ఇండ్ల నిర్మాణాలలో పురోగతి సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ

### పట్టించుకోని అధికారులు



**నేటి సాక్షి నారాయణపేట:** జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో నారాయణపేట వెళ్లే రహదారిలో గల పెట్రోల్ బంకు సమీపంలో ప్రభుత్వ మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ అవుతున్న సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని బిఆర్ఎస్ మండల నాయకులు పెంట మీద నర్సింలు తెలిపారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత 20 రోజులుగా మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ అవుతున్న గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని ఆయన వివరించారు. ఇకనైనా మండల స్థాయి అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైప్లైన్ మరమ్మతులు చేపట్టాలని ఆయన కోరారు.

# మరికల్ లో రైతు సభ్యత్వ నమోదు కార్యక్రమం

### ధన్వాడ మండల సీఈవో వెంకట్ రాములు



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 21 :** నారాయణ పేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో సింగల్ విండో ఆధ్వర్యంలో 2000 రూపాయల రైతు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ధన్వాడ సింగల్ విండో సీఈవో వెంకట్ రాములు ఆధ్వర్యంలో గురువారం చురుగ్గా నిర్వహిస్తున్నారు. స్థానిక విలేకరులతో ధన్వాడ మండల సీఈవో వెంకట రాములు మాట్లాడుతూ నేటికీ 520 సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఆయన వివరించారు. ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఘనంగా చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి జయంతి వేడుకలు

### విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నుల పంపిణీ...



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 21 :** స్వర్గీయ శ్రీ చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ధన్వాడ లో తన తండ్రి సమాధి వద్ద నివాళులర్పించిన నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి గారు మరియు మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి గారు మరియు పీసీసీ సభ్యుడు చిట్టెం అభిజయ్ రెడ్డి గారు పాల్గొన్నారు.అలాగే ఈ రోజు ధన్వాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10 వ తరగతి విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పెన్నులు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు టౌన్ అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్లు కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగింది.

# బాబు జగ్జీవన్ రామ్ సంఘం నూతన కార్యవర్గం



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రం లో గురువారం రోజున బాబు జగ్జీవన్ రామ్ సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది గౌరవ అధ్యక్షులు తాండ్ర కిరణ్ అధ్యక్షులు జేరిపోతుల కొమురయ్య ఉపాధ్యక్షులు నలువాల రమేష్ తుడుం నరసయ్య ప్రధాన కార్యదర్శి గంగాధర నరేష్ కార్యదర్శి తాండ్ర రాజయ్య కోశాధికారి కంపెల్లి రవి సలహాదారులు జేరిపోతుల అనిల్ జెరిపోతుల రాజేష్ తాండ్ర శ్రీనివాస్ జెరిపోతుల రాకేష్ మరియు సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# గిద్దలూరు వద్ద ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

## 26 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

## ఒక మోటారు సైకిల్ సీజ్



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :**ప్రకాశం జిల్లా గిద్దలూరు ఫారెస్ట్ డివిజన్ లో ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేసి వారి నుంచి 26 ఎర్రచందనం దుంగలు, ఒక మోటారు సైకిల్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గనిర్దేశకత్వంలో కడప సబ్ కంట్రోల్ ఆర్ఎస్ఐ పీ. నరేష్ టీమ్ బుధవారం రాత్రి నుంచి ప్రకాశం జిల్లా గిద్దలూరు ఫారెస్ట్ రేంజ్ లోని బెస్తవారిపేట అటవీ పరిధిలో కూంబింగ్ చేపట్టారు. వీరు గుంతపల్లి బీటు పరిధిలో చేరుకొనే సరికి అక్కడ ఒక మోటారు సైకిల్ వద్ద కొంతమంది వ్యక్తులు గుమికూడి కనిపించారు. వారిని సమీపించడంతో, పోలీసులను చూసి పారిపోసాగారు. అయితే వారిని వెంబడించిన టాస్క్ ఫోర్స్ సిబ్బంది ముగ్గురిని పట్టుకున్నారు. వారిని విచారించడంతో అక్కడే కల్వర్టు కింద దాచి ఉంచిన 26ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని ప్రకాశం జిల్లా వాసులుగా గుర్తించారు. వారిని దుంగలతో పాటు మోటారు సైకిల్ ను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. ముగ్గురుని డిఎస్పీ శ్రీనివాస రెడ్డి, ఏసీఎఫ్ శ్రీనివాస్ విచారించగా, హెడ్ కానిస్టేబుల్ సుబ్రమణ్యం రాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రెగ్యులర్ ఎంఈఓ ను నియమించండి

## మరికల్ మండల ఎంఈఓ పోస్టుపై ముగ్గురు పోటీ




**నేటి సాక్షి, నారాయణపేట, ఆగస్టు 21:** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల ఎంఈవో పోస్టును రెగ్యులర్ నియమించాలని మరికల్ మండల ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు పేట జిల్లా అధికారులను కోరుతున్నారు. ప్రస్తుతం మరికల్ మండల తాత్కాలికంగా ఎంఈఓను నియమించినందుకు మండలంలో ఎలాంటి పనులు సక్రమంగా జరగడం లేదని పలు సంఘాల నాయకులు వాపోతున్నారు. ప్రస్తుతం మరికల్ మండలం ఎంఈఓ పోస్ట్ కోసం మండలంలో ముగ్గురు పోటాపోటీ పడుతున్నారని జోరుగా చర్చలు వినిపిస్తున్నాయి. ఒకరు మహిళ ఇద్దరు పురుషులు పోటా పోటీలో ఉన్నట్లు మండలంలో చర్చించుకుంటున్నారు. మరికల్ మండలానికి రెగ్యులర్ ఎంఈఓ పోస్టును భర్తీ చేయాలని మరికల్ మండల ప్రజలు నారాయణపేట జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు. మరికల్ మండలానికి మధ్యాహ్న భోజనం బిల్లులు మంజూరు అయ్యాయని కానీ నేటికీ మధ్యాహ్న భోజనం బిల్లులను కార్మికులకు అందించలేకపోతున్నారని వాపోతున్నారు. జిల్లా స్థాయి అధికారులు స్పందించి మరికల్ మండల ఎంఈఓ పోస్టును భర్తీ చేయాలని మరికల్ మండల లోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు

# వైద్య శిబిరం



**నేటి సాక్షి,వేమనపల్లి :** వేమనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు రాజేష్,అన్వేష్ ఆధ్వర్యంలో గురువారం కల్లంపల్లి,ముక్కిడిగూడెం గ్రామాలలో వైద్య శిభిరం నిర్వహించారు. అనారోగ్యంతో ఉన్న వారికి పరీక్ష నిర్వహించి అనంతరం వారికి మందులు పంపిణీ చేశారు.ఇట్టి శిభిరంలో గర్భిణి స్త్రీలను పరీక్షించి తగు జాగ్రత్తలు సూచనలు చేశారు.సుఖప్రసవాల నిమిత్తం ప్రభుత్వ దావఖనకు రావాలని తెలిపారు.వర్షాకాలం దృష్ట్యా నీరు కలుషితం అయ్యే అవకాశం ఎక్కువ ఉన్నందున గ్రామాలలో అందరు వేడి చేసి చల్లార్చిన నీటిని త్రాగాలని సూచిస్తూ కాలనుగుణంగా వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఇట్టి వైద్య శిభిరంలో హెల్త్ అసిస్టెంట్ ఎమ్.లింగయ్య,ఎఎన్ఎం రాజ్యలక్ష్మి,ఆశ సరిత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి పంచాయతీలో బిఆర్సి సెంటర్ ఏర్పాటు

## ఇన్పుట్స్ తయారీపై క్షేత్రస్థాయి శిక్షణ



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి రూరల్ :** నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫామింగ్ మరియు ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ సంయుక్తంగా చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా రాయలసీమ రీజియన్ (తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, నంద్యాల, కర్నూలు) జిల్లాల మొత్తం 297 మందికి గాను బిఆర్సి (బయో ఇన్పుట్స్ రిసోర్స్ సెంటర్) రెండవ బ్యాచ్ 40 మందికి శిక్షణ కార్యక్రమం తిరుపతి జిల్లా రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో 19 వ తేదీ నుంచి 22 వ తేదీ వరకు నాలుగు రోజులు శిక్షణ కార్యక్రమం తిరుపతి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం ఆధ్వర్యంలో జరుగుతుంది. శిక్షణ కార్యక్రమంలో గురువారం మూడవ రోజులో భాగంగా తిరుపతి రూరల్ మండలం వేమూరు గ్రామంలోని అయ్యప్ప నాయుడు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను బిఆర్సి యాజమాన్యులు సందర్శించారు. ఉదయం ఏటీఎం మోడల్ లో విత్తనాలు, పలు రకాల నారు నాటడం చేశారు. సహజ సాగులో పట్టుపురుగు పెంపకాన్ని వివరించారు.ప్రకృతి వ్యవసాయ విధానాల్లో భాగంగా ముఖ్యంగా ఇన్పుట్స్ తయారీలో భాగంగా నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, అగ్నిఅస్త్రం, దశపర్ని కషాయాలు మరియు పంచగవ్య తయారు చేయు విధానాలను ప్రత్యక్షంగా చేశారు. చెరుకులో వినూత్నంగా ప్రయోగంలో భాగంగా ఆకుకూరలు, కూరగాయలు విత్తనాలు నాటారు. పిఎండిఎస్ విత్తనాలను వెదజల్లారు. బిఆర్సి యాజమాన్లకు పూర్తిస్థాయిలో కషాయాలు తయారీ విధానాన్ని ప్రకృతి వ్యవసాయ రైతు అయ్యప్ప నాయుడు క్షుణ్ణంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్టు అడిషనల్ డి పి యం పట్టాభిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ మిషన్ ప్రకృతి వ్యవసాయం విస్తరణలో భాగంగా ప్రతి పంచాయతీలోనూ ఇంపుట్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్య ఉద్దేశంతో బి ఆర్ సి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నదని , బి ఆర్ సి యాజమాన్యులు ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తారని ప్రతి ఒక్క రైతుకి ప్రకృతి వ్యవసాయ విధానాలు కషాయాలు గ్రూప్ ప్రమోటర్స్ గ్రామపంచాయతీ స్థాయినించే వృద్ధి చెందే విధంగా వివరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ రిసోర్స్ పర్సన్ మనోజ్ కుమార్, ఎం పి ఎం ఎంటి సత్యనారాయణ, జిల్లా రిసోర్స్ పర్సన్స్ సుధాకర్ నాయుడు, రామకృష్ణారెడ్డి, కృష్ణయ్య, బి ఆర్ సి యజమానులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపాలనలో అర్హులకు అన్యాయం జరగదు

- వైయస్ ప్రభుత్వంలో... నిలిచిపోయిన.. ఇళ్లను పూర్తి చేస్తాం కేఎల్ఆర్
- ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులతో కిచ్చెన్న మాటమంతీ
- సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కాంగ్రెస్ నేత



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 21:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం దాసర్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో తలెత్తిన సమస్యలను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి వివరించారు. కందుకూరు మండలం నుంచి పలువురు మహిళా లబ్ధిదారులు.. మార్కెట్ కమిటీ డైరెక్టర్ యుగంధర్ ఆధ్వర్యంలో తుక్కుగూడ కార్యాలయంలో కేఎల్ఆర్ ను కలిశారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ఇందిరమ్మ లబ్ధిదారులు, అర్హులైన పేదలకు ఇచ్చే సంక్షేమ పథకాల్లో ప్రజాప్రభుత్వంలో ఎలాంటి అన్యాయం జరగదని హామీ ఇచ్చారు. గత వైఎస్ ప్రభుత్వంలో కట్టుకుని మధ్యలో ఆగిపోయిన ఇండ్లు, టెక్నికల్ ప్రాబ్లమ్స్ తో సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో ఆగిన బిల్లులను వెంటనే మంజూరు చేయాలని అధికారులను కిచ్చెన్న కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని లబ్ధిదారులు తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో ఇళ్లకు నోచుకోలేదని వాపోయారు. ఆగిన బిల్లులను వెంటనే మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని కేఎల్ఆర్ హామీ ఇచ్చినట్లు ఇందిరమ్మ లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

# భారత రెండో అత్యున్నత పదవికి కాంగ్రెస్ న్యాయం



- సుదర్శన్ రెడ్డి స్వగ్రామం మాలగూడ ఆకుల మైలారం గ్రామస్తులతో కేఎల్ఆర్
- సామాజిక సంఘ సంస్కర్త సుదర్శన్ రెడ్డి
- మహేశ్వరం నియోజకవర్గం ఆకులమైలారం గ్రామస్తులతో కె ఎల్ ఆర్

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 21:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం మాలగూడ ఆకుల మైలారం గ్రామస్తులతో కేఎల్ఆర్ మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాత్రమే కాకుండా... సంఘ సంస్కర్త, దేశానికి సేవ చేసే సామాజికవేత్తగా... సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్. బి. సుదర్శన్ రెడ్డి ని చూడాలని అన్ని పార్టీలకు కాంగ్రెస్ నేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి - విజ్ఞప్తి చేశారు.ఇవాళ యూపీఏ అభ్యర్థిగా ఉపరాష్ట్రపతి పదవికి నామినేషన్ దాఖలు చేశారు సుదర్శన్ రెడ్డి.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి పుట్టిన స్వగ్రామం ఆకులమైలారంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేసి గ్రామస్తులతో మాట్లాడారు.భారత రెండో అత్యున్నత ఉపరాష్ట్రపతి పదవికి ఆకులమైలారం గ్రామం నుంచి రైతుబిడ్డ నామినేషన్ దాఖలు చేయటం ఈ ప్రాంత అదృష్టమన్నారు లక్ష్మారెడ్డి.తెలుగు రాష్ట్రాల ఎంపీలు తప్పకుండా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి విజయం కోసం కృషి చేయాలని కేఎల్ఆర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆకులమైలారం గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

- నారాయణపేట మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 21 :**నారాయణపేట జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పారిశుద్ధ్య పనుల కోసం స్థానిక సంస్థలకు తక్షణమే నిధులు మంజూరు చేసి ప్రజారోగ్యం పరిరక్షించాలని మునిసిపల్ ఆఫీసులో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మునిసిపల్ మేనేజర్ హాజీమ్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షత కెంచ నారాయణ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ టౌన్ కార్యదర్శి మండల కార్యదర్శి బి. నరసింహ మాట్లాడుతూ నారాయణపేట మున్సిపల్ పరిధిలో అధిక వర్షాల వల్ల పట్టణం లో పారిశుద్ధ్య పరిస్థితులు అత్యంత అద్వానంగా ఉన్నాయని ప్రభుత్వ నిధులు అందకపోవడంతో స్థానిక సంస్థలు మురికి కాలువలను శుభ్రం చేయలేకపోతున్నాయి దీని ఫలితంగా మురికి కాలువలు దుర్వాసనతో నిండిపోయి దోమలు ఈగలు విపరీతంగా పెరిగిపోయాయి ఈ అపరిశుభ్ర వాతావరణం, దోమల బెడద వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా డెంగు, మలేరియా వంటి జ్వరాలు ప్రబలి, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్నిచోట్ల ఈ వ్యాధుల కారణంగా ప్రాణాలు కోల్పోతున్న ఘటనాలు కూడా చోటుచేసుకున్నాయి. ఈ తీవ్రమైన సమస్యల పట్ల అధికారులు, ప్రభుత్వ నిర్లక్ష్యంగా వివరించడం ఆందోళన కలిగిస్తుంది. కావున ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ టౌన్ నాయకులు సాదిక్, నజీర్, సతీష్, రోషన్, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
22 ఆగస్టు 2025



# అసత్య ప్రచారాలు చేయడం మానుకోండి

- **మహిళా నాయకురాలు ను కించపరిచేలా వ్యవహరిస్తే చర్యలు తప్పవు**
- **జీడి నెల్లూరు వైసీపీ ఇంచార్జ్ కృపా లక్ష్మి..**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** జీడీ నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పార్టీ ఇన్చార్జి మార్పులని గత రెండు మూడు రోజుల క్రితం ఎల్లో మీడియా, మరికొందరు దుష్ప్రచారం చేశారు. ఎల్లో మీడియా వార్త కథనాలను ఇన్చార్జి కృపా లక్ష్మి తనదైన శైలిలో తిప్పి కొట్టారు. పుత్తూరు లోని ఆమె కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులు ఎప్పుడూ ఉంటుందని, మా తండ్రి మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి,నేను వైసీపీ పార్టీని లోనే ఉంటామని తేల్చి చెప్పారు. గత ఎన్నికల్లో జిల్లా ముఖ్య



నాయకులు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి ఆశీస్సులు అండతో ఎన్నికల పోటీ చేశానని అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరు పైశాచిక ఆనందం కోసం తప్పుడు కథనాలు ప్రచురించి, విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి చొరవతో రెండు 50 పడకల హాస్పిటల్ లో, ప్రతి మండలాల్లో దేవాలయాల ఏర్పాటు, సీసీ రోడ్లు నిర్మాణాలు, డిగ్రీ కళాశాల ,ఫైర్ స్టేషన్, మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. మమ్మల్ని ఆదరించిన నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికి రుణపడి ఉంటామని రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచి, జగనన్న సీఎం గా అయ్యేందుకు ప్రతి ఒక్క కార్యకర్తతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. అధికారం లేకపోయినప్పటికీ పార్టీ కార్యక్రమాలు చురుగ్గా చేయడం చూసి ఓర్వలేక కొంతమంది విష ప్రచారం చేసుకుంటున్నారని అలాంటి వారి పైన తప్పకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బర్రెల కాపరి నుండి ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్డి

- **పీహెచ్డీ పట్టా పొందిన వెంకంపాడు గ్రామవాసి**

**నేటి సాక్షి మహబూబాబా ద్ నరసింహుల పేట భూక్యా రవి నాయక్ ఆగస్టు 21 :** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం వెంకంపాడు గ్రామపంచాయతీ చెందిన తప్పెట్ల మైసయ్య, ఇద్దమ్మ (లేటు)లకు పదిమంది సంతానం 10వ సంతానమైన చిన్న కుమారుడు తప్పెట్ల నరేందర్ చిన్నప్పటినుండి చదువుపై మక్కువతో తల్లిదండ్రులు అన్నల సహకారంతో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు వెంకంపాడు ప్రాథమిక పాఠశాలలో ఆరవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు సీతారాంపురం బంగ్లా ఉన్నత పాఠశాల 8 నుండి 10వ తరగతి వరకు జడ్పీహెచ్ఎస్ నరసింహులపేటలో విద్యాభ్యాసం పూర్తి చేశారు. ఇంటర్ సూర్యాపేటలో డిగ్రీ పాల్వంచలో పూర్తిచేసి ఉస్మానియా యూనివర్సిటీ పీజీ సెంటర్ వనపర్తి లో పీజీ ఉస్మానియా యూనివర్సిటీ లో పిహెచ్డి పూర్తి చేశారు. విద్యా వ్యాసం మొత్తం ప్రభుత్వ హాస్టల్లోనే గడిచిపోయింది అంతేకాకుండా తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన పరిశోధన సమయంలో పలు జాతీయ అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశోధన పత్రాలు సమర్పించారు.



**బర్రెల కాపరి ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్డి పట్టా**

నరేందర్ కుటుంబం వ్యవసాయ కుటుంబం తల్లితండ్రుల కష్టాలను చూసి తను కూడా వాళ్లకు చేదోడు వాదోడుగా నిలిచేవాడు బాల్య దశలోనే తల్లిదండ్రులను కోల్పోవడం. వలన విద్యాభ్యాసం సమయంలో తప్పేట్ల నరేందర్ అనేక కష్టాలను ఎదుర్కొన్నప్పుడు తన విద్యా ఖర్చులకోసం అతను హైదరాబాద్ లో హొటల్లో పనిచేసి తన చదువుల కోసం కొంత పైకాన్ని సమకూర్చుకునేవాడు. అలా తన విద్యా కోసం తను అనుకున్న లక్ష్యాన్ని చేరుకుని మంగళవారం 84వ స్నాతకోత్సవం సందర్భంగా ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణ ఓయూ విసి చేతుల మీదుగా వృక్షశాస్త్రం విభాగంలో పీహెచ్డీ పట్టాను పొందాడు. పిహెచ్డి పట్ట పొందిన సందర్భంగా పుట్టిన ఊరు వెంకంపాడులో బహుజన నాయకులు ,దళిత నాయకులు ,గ్రామ పెద్దలు, పెద్ద ఎత్తున సంబరాలను జరుపుకోవడం జరిగింది.

# పోలీసు నిబంధనలను కచ్చితంగా పాటించాలి



- **డిప్యూటీ కమిషనర్, పోలీస్ ఇన్స్పెక్టర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్**

**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 21 :** ఉప్పల్ సర్కిల్ టు కార్యాలయంలో అధికారులు మంటవ నిర్వాహకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి నిర్వాహకులు భాగ్యరాజ్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు అధికారులు డిప్యూటీ కమిషనర్ ఉప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు మంటప నిర్వహకులు డ్రైనేజీ విషయంపై రోడ్లు గుంతలు చెట్లు విద్యుత్ శనిటేషన్ సమస్యలపై చర్చించగా సంబంధిత అధికారులు మాట్లాడుతూ విగ్రహాలను ఏర్పాటు చేసే లోపల సమస్యల నుండి తీరుస్తామని ప్రధాన రహదారి విగ్రహ నిమజ్జనం రోజు వరకు సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు మాట్లాడారు సంబంధిత అధికారులు స్పందించకపోతే నాకు ఫోన్ చేసినట్లయితే నేను దగ్గరుండి పనులు చేపిస్తానని డిప్యూటీ కమిషనర్ హామీ ఇచ్చారు, గణేష్మండపం నిర్వాహకులు పోలీసు నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపారు నిమజ్జనం రోజు పోలీసులకు సహకరించాలన్నారు పరిమితికి మించి డీజే సౌండ్ పెట్టుకోవద్దని ఎలాంటి గొడవలకు తావు లేకుండా శోభాయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని కోరారు మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు సూచించిన ప్రదేశాలలో నిమజ్జనం చేయాలని తెలిపారు గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ గణేష్ మండపాల దగ్గర చెట్ల కొమ్మలు తీయమని త్రాగునీరు నీటి సరఫరా విగ్రహాలు వచ్చే దారిలో గుంతలు పూడ్చమని కోరారు సమితి ప్రతినిధులు ఫిర్యాదులను అనుసరించి అధికారులు తగిన చర్యలు చేపడతామని చెప్పారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జి రాజు ఉప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే భాస్కర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగరాజు ఉప్పల్ ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ సౌషల్యారాన్ని విద్యుత్ శాఖ ఏడి రవీందర్ రంజిత్ హెచ్ఎండబ్ల్యూఎస్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# గ్రామదేవతలకు మొక్కులు చెల్లించుకున్న భక్తులు

## తంగడపల్లి గ్రామాల్లో ఘనంగా శ్రావణమాస బోనాల వేడుకలు

**నేటి సాక్షి రిపోర్టర్( సుధాకర్ గౌడ్ ముదేలీ ) చేవెళ్ల న్యూస్ :** చేవెళ్ల మండల పరిధిలోని తంగడ పల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శ్రావణమాసం పోచమ్మ బోనాల పండుగ నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ అనూష, సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలోని ముగింపు సందర్భంగా బుధవారం బోనాలు పోచమ్మ తల్లికి సమర్పించారు. ఇళ్ల నుంచి బోనాలు ఎత్తుకొని గ్రామదేవతల ఆలయాల వద్దకు, ఊరి మధ్యలోని బొడ్రాయిల వద్దకు డప్పుచప్పుళ్లు, ఆటపాటలతో చేరుకున్నారు. బోనాల జాతరను తలపించాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలోని ఇళ్లలో బంధుమిత్రులతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలోని తంగడపల్లి మాజీ సర్పంచ్ అనుష సత్య గౌడ్ ఎక్స్ మాజీ సర్పంచ్ షాబాద్ రాములు గౌడ్ చంద్రయ్య గోపాల్ రెడ్డి గుంగుపల్లి శ్రీపాల్ యాదవ్ మలవాడ రవీందర్ గొంగుపల్లి రాఘవేందర్ ప్రశాంత్ రెడ్డి అరుణ్ షాబాద్ నరేందర్ షాబాద్ నవీన్ రాజు శంకర్ శ్రీకాంత్ మహేందర్ కావలి కృష్ణ రమేష్ గ్రామ భక్తులు గ్రామస్తులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**నేటి సాక్షి,వేమనపల్లి :** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 14 మందికి గాను మంజూరైన రూ. 8లక్షల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం మాజీ జెడ్పిటిసి రుద్రభట్ల సంతోష్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీతో కలసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ప్రజాపాలన చేస్తుందన్నారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రత్యేక చొరవతో నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు ముల్కల్ల సత్యనారాయణ,లింగా గౌడు,కుర్రు వెంకటేశం, ఒడిల రాజన్న,జాహిద్ అలీ,అదే శంకర్,గాలి మధు,తోకల రామచందర్, కొంపురి రమేష్, కామెర గణేష్, దందెర మహేష్, కుబిడే కిష్టయ్య, నాణేష్, రవి, కొమురం రమేష్, భగవంతు, మోర్ల రమేష్,దొంతుల శ్రీశైలం, వినోద్ రెడ్డి, చెన్నూరి పురుషోత్తం,కుమ్మరి శ్రీను, వివిధ లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కమిటీ చైర్మన్ గా ప్రమాణస్వీకారం



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 21:**రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్పేట్ నగర పంచాయతీ మామిడిపల్లి గ్రామంలో శ్రీ బాలాజీ వెంకటేశ్వర ఆలయ నూతన చైర్మన్ వైస్ చైర్మన్ గా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ చేతుల మీదుగా.. ఆలయ కమిటీ అధ్యక్షునిగా కళ్లెం నరేష్ గౌడ్,ని ఆలయ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కమిటీ సభ్యులు కమిటీ మెంబర్స్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# మాస్టర్ ప్లాన్ రోడ్లను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** నగరపాలక సంస్థ పరిధిలోని గోదా దేవి మార్గంలో భూమి. కోల్పోయిన వారి స్థలాలను గురువారం సాయంత్రం కమిషనర్ ఎన్. మౌర్య పరిశీలించారు. మాస్టర్ ప్లాన్ రోడ్లలో భూములు కోల్పోయిన వారికి టిడిఆర్ బాండ్లు మంజూరుకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు బుధవారం ఆన్లైన్ ద్వారా అధికారులు దరఖాస్తులను పరిశీలించారు. అందులో భాగంగా గురువారం సాయంత్రం కమిషనర్ ఎన్. మౌర్య పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో కలసి గోదా దేవి మార్గంలోని 10 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో స్థలాలను పరిశీలించారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ రాధా రెడ్డి, డీసీపీ ఖాన్, ఎసిపి మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, టిపీఎస్ వంశీ, తదితరులు ఉన్నారు.

# 23న చలో హైదరాబాద్

**టీఎస్ యుటిఎఫ్**



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 21:** ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 23న చలో హైదరాబాద్ మహా ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు టీఎస్ యుటిఎఫ్ దేవరకద్ర మండల అధ్యక్ష ,కార్యదర్శులు కే. శంకర్ ,డి .కృష్ణయ్య గురువారం ఒక ప్రకటనలు తెలియజేశారు. సీపీఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ను వర్తింపజేయాలని, స్కూల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు నిబంధనలను రూపొందించి ప్రమోషన్ ద్వారా డిఇఓ, డిప్యూడిఇఓ ,డైట్ కళాశాల అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని ,5571 పి ఎస్ హెచ్ ఎం పోస్టులను మంజూరు చేసి వెంటనే భర్తీ చేయాలని, 1/7/2023 నుండి పిఆర్సీనీ అమలు చేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి రవీంద్రప్ప ,పవన్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ప్రమాదంగా తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలు

- తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలతో హుజురాబాద్ చెరువులు
- ప్రజా సంఘాల నాయకుడు మహ్మద్ ఖాలీద్ హుస్సేన్,
- చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వినతిపత్రం అందజేత



**నేటి సాక్షి హుజురాబాద్, ఆగస్ట్ 21 :** హుజురాబాద్ పట్టణంలోని మోడల్ చెరువు, గుండ్ల చెరువు9 చుట్టూ పెరిగిపోయిన తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలు, పొదలు ప్రజల ఆరోగ్యానికి, భద్రతకు పెను ప్రమాదంగా మారాయి. ఈ పొదల్లో పాములు ఎక్కువగా సంచరిస్తుండటంతో అవి సమీపంలోని ఇళ్లలోకి చొరబడి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇప్పటికే పలు పాముకాటు ఘటనలు చోటుచేసుకున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై స్పందించిన ప్రజా సంఘాల నాయకులు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. మాజీ ఏఎంసీ డైరెక్టర్, మాజీ అంబేద్కర్ అధ్యక్షులు, ప్రజా సంఘాల నాయకుడు మహ్మద్ ఖాలీద్ హుస్సేన్, కిరణ్ తదితరులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే చెరువుల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు, పొదలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా ఈ ప్రాంతాన్ని ప్రజలు వాకింగ్ చేసుకోవడానికి అనువుగా మార్చవచ్చని, ఇది పట్టణ ప్రజలకు ఒక ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తుందని వారు సూచించారు. కమిషనర్ వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజా సంఘాల పక్షాన వారు విజ్ఞప్తి చేశారు.

# సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ

**ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్**



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 21 :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుల పంపిణీ చేస్తూ ప్లాస్టిక్ రహీత సమాజాన్ని నిర్మించాలని జూట్ బ్యాగుల వాడకం చేయాలని సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం ప్రతి సంవత్సరం చేయడం జరుగుతుంది, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి మట్టి వినాయకుని సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ జ్యూట్ బ్యాగులో వినాయక విగ్రహాన్ని అందించారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి మాజీ అధ్యక్షులు జెట్ట కిషోర్ కుమార్, భాషపల్లి నిరంజన్ చారి, ఏమండ్ల రాంరెడ్డి, న్యూ భరత్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కాడిగే శేఖర్, గడ్డం పాపి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి



- ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రణవ్

**నేటి సాక్షి హుజూరాబాద్ :** వైద్యం కోసం వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వం వైద్య రంగానికి సంబంధించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని,దాంట్లో భాగంగా హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయో తెలుసుకోవడానికి తనిఖీ చేశామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున హుజూరాబాద్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.దవాఖానలో ఎలాంటి చికిత్స అందిస్తున్నారని,ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నారు.నిన్నటిదాకా వర్షాభావ పరిస్థితుల వల్ల రోగాలు ప్రబలే అవకాశం ఉ ందని,రోగాల బారిన పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.తనిఖీ చేసే సమయంలో పలు సమస్యలు ప్రణవ్ దృష్టికి తీసుకురాగా వాటిని అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రణవ్ వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 21 :** కౌటాల మండలం తలోడి గ్రామంలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను టాస్క్ ఫోర్స్ బృందం పట్టుకొని, వారి వద్ద నుండి రూ.10,980/- నగదు మరియు 52 ప్లేయింగ్ కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ తెలిపారు.పట్టుబడినవారి వివరాలు:1. నిట్టూరి సతయ్య S/o రామయ్య, రుద్రాపూర్ గ్రామం, చింతలమనే పల్లి 2. ఎర్రోల్ల వెంకటేశ్ S/o స్వామి, తాలోడి, కౌటాల 3. దుర్గం గణేష్ S/o రోషయ్య, కౌటాల 4. బోర్కుట్ విటల్ S/o లక్ష్మణ్, కౌటాల 5. బొద్దు రవి S/o శంకర్, లోనావెల్లీ, సిర్పూర్-టి అనంతరం వీరిపై కౌటాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. జిల్లా లో అసాంఘిక కార్యకలాపాలు చేపట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ .హెచ్చరించారు.ఈ టాస్క్ లో ఎస్ఐ రాజు, హెడ్ కానిస్టేబుల్ మహమూద్, కానిస్టేబుల్స్ విజయ్, మధు, రమేష్ మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది గౌస్, సాయి తేజ,రవి సాయి,ప్రకాష్ లు పాల్గొన్నారు.

# నిత్యం మరణ"దారి" 365బీబీ

**కూసుమంచి మండల పరిధిలో ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రమాదాలు.**

- వరుస ప్రమాద ఘటనల్లో ప్రాణాలు కోల్పోతున్న వాహనదారులు..
- జాతీయ రహదారిపై సరైన నిర్వహణ లేదని ఆరోపణ

**నేటి సాక్షి పాలేరు, ఆగస్ట్ 21:** రోడ్ విశాలంగా ఉందని నిర్లక్ష్యమైన డ్రైవింగ్ నా లేకా వాహనదారుల నిర్లక్ష్యమా ?.. జాతీయ రహదారి నిర్వహణ లోపమా..? తెలియదు కానీ ఆ రహదారిపై నిత్యం మరణ మృదంగం మోగుతుంది.. ప్రారంభం అయిన మొదలు నుండి ఇప్పటివరకు పదుల సంఖ్యలో రోడ్ ప్రమాదబారిన పడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన వారు ఉన్నారు. తీవ్రగాయాలపాలై ప్రాణాలు కోల్పోయిన వారున్నారు. ఈ ప్రమాదాల్లో అనేక కుటుంబాలు రోడ్ పాలయ్యాయి.. ఎన్నో కుటుంబాలకు కన్నీళ్లు మిగిలాయి.. ఆ రహదారే 365 బీబీ జాతీయ రహదారి. 365 బీబీ జాతీయ రహదారి కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామం వద్ద ప్రారంభం అయి తల్లంపాడు సరిహద్దులో ముగుస్తుంది. ఈ మధ్య రహదారిపై చాలా ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోపోతున్న వారి సంఖ్య ఎక్కువే.. ప్రతి రెండు మూడు రోజులకు ఒక ప్రమాదం జరగడం సాధారణమైపోయింది. జజ్జులరావుపేట , గంగబండతండ , జీళ్ల చెరువు , పాలేరు , నాయకన్ గూడెం , ధర్మతండ వంటి మండలంలోని గ్రామాలకు చెందిన స్థానిక వ్యక్తులు జాతీయ రహదారి పై రోడ్ ప్రమాద భారీన పడి ప్రాణాలు కోల్పోయారు. స్థానికేతరులు అయితే కుటుంబాలను కోల్పోయిన ఘటనలు కూడా చాలానే ఉన్నాయి.. ఇంత మంది ప్రాణాలు కోల్పోతున్న ప్రమాదాలను తగ్గించే ప్రయత్నం అటు జాతీయ రహదారి నిర్వాహకులు కానీ ఇటు అధికార యంత్రాంగం కానీ దృష్టి సారించినట్టు లేదని ఆరోపణలు ఉన్నాయి..



**హెచ్చరిక బోర్డులు, స్పీడ్ లిమిట్ సెన్సర్లు ఏర్పాటు కరువాయే..**

జాతీయ రహదారి 365బీబీ పై ఇప్పటివరకు ఎక్కడ ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన పాపానపోలేదు.. అలాగే స్పీడ్ లిమిట్ సెన్సర్లు కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో వాహనదారులకు అడ్డు అదుపు లేని మితిమీరిన వేగంతో ప్రయాణం చేసి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.. అలాగే ఏదైనా సాంకేతిక సమస్యలతో , టైర్ పంక్చర్ అయిన రోడ్ మీదనే వాహనాలు నిలపడం వల్ల కూడా ఆగి ఉన్న వాహనాలను ఢీకొట్టి మృత్యు బారిన పడుతున్నారు.. ఇవ్వన్ని ప్రమాదాలకు కారణాలుగా కల్పిస్తున్నాయి. వాహనదారుల అజాగ్రత్త డ్రైవింగ్ ,గుత్తేదార్ , మేనేజర్ ,అధికారుల నిర్లక్ష్యం స్పష్టం అవుతున్నాయి..

**రహదారిపై అధికారుల పర్యవేక్షణ ఏది**

జాతీయ రహదారి 365బీబీ పై వరుస ప్రమాద ఘటనలు జరుగుతున్న అధికారులకు కానీ , జాతీయ



రహదారి గుత్తేదారు ,మేనేజర్ కు చీమ కుట్టిన కూడా లేదని కూసుమంచి మండల బీజేపీ నాయకుడు గుండా ఉపేందర్ రెడ్డి అలోపించారు.. నాయకన్ గూడెం ,పాలేరు ,కూసుమంచి ,లోక్యతండ , జీళ్ల చెరువు వంటి గ్రామ వద్ద ఏర్పాటు చేసిన ప్లే ఓవర్ల దగ్గర నిత్యం ప్రమాదాలు జరుగుతున్న కనీస చర్యలకు అధికారులు ఉపక్రమించన దాఖలు లేవని అన్నారు.. జాతీయ రహదారి మరమ్మత్తులు చేపట్టే ముందు కనీసం రోడ్డు మళ్లింపు చర్యలు తీసుకోకుండా ప్రమాదాలకు కారణమయ్యారని ఆరోపించారు.. వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకొని డిమాండ్ చేశారు..

# ఎస్పీని ఆహ్వానించిన తీజ్ కమిటీ సభ్యులు




**నేటి సాక్షి మహబూబాబా ద్ నర్సింహులపేట,భూక్యా రవి నాయక్ ఆగస్టు 21 :** నర్సింహులపేట మండలంలోని బంజారా హిల్స్ యూనియన్ తీజ్ కమిటీ సభ్యులు గురువారం మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ ను కలిసి తీజ్ నిమజ్జన ఉత్సవానికి ఆహ్వానించారు.ఈనెల 24వ తేదీన తీజ్ నిమజ్జనానికి రావాలని తీజ్ కమిటీ ఎస్పీ ను తప్పక కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించారు.ఎస్పీని కలిసిన వారిలో ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు దస్రు నాయక్,మాజీ ఉప సర్పంచ్ రమేష్ నాయక్, తీజ్ కమిటీ అధ్యక్షుడు రాజేందర్ నాయక్, ఉపాధ్యక్షుడు భూక్యా రమేష్ నాయక్, కమిటీ సభ్యులు వీరన్న , రాజ్ కూమార్,శంకర్,రమేష్,రాము తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే అంతే చిత్తడిగా మారిన తంగడపల్లి రోడ్డు

**నేటి సాక్షి రిపోర్టర్( సుధాకర్ గౌడ్ మ ముదేలి ) చేవెళ్ల న్యూస్ :** చేవెళ్ల మండలం పరిధిలోని తంగడపల్లి గ్రామపంచాయతీ రోడ్డు పక్కన గల తంగడపల్లి రోడ్డు వర్షానికి బురదతో నిండి చిత్తడిగా మారింది. రోడ్డంతా గుంతలుగా ఏర్పడి బురదగా మారడంతో తంగడపల్లి గ్రామస్తులు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీ వెళ్లే ద్విచక్ర వాహనదారులు, మహిళలకు ఇక్కట్లు తప్పడం లేదు. నిత్యావసర వస్తువులు తీసుకురావడానికి బయటకు రావాలంటే ప్రజలు భయపడుతున్నారు. విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థులు కూడా నరకయాతన అనుభవిస్తున్నారు. రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్తున్నారు. దీంతో చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ నరకకూపంగా మారుతున్నాయి.



ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి, వెంటనే



రోడ్డు మరమ్మతులు చేపట్టి సమస్యను తీర్చాలని తంగడపల్లి గ్రామస్తులు చెప్పడం జరిగింది